తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :03, సంచిక :22 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం జులై 17, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


# జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదా కల్పించాలి..

●మోడీకి ఖర్గే, రాహుల్ విజ్ఞప్తి ●పలు వివరణలతో సమగ్ర లేఖ.. చట్టానికి డిమాండ్ ●పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో రాజకీయ ప్రాధాన్యత



**న్యూఢిల్లీ,జూలై16(తెలుగు వెలుగు):** జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హెూదా కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ లేఖ పంపించారు. ఇది హెూదా పునరుద్ధరణే అవుతుందని వివరించారు. 21 నుంచి ఆరంభమ మయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదాసంపూర్ణ స్థాయిలో దక్కేలా చేసేందుకు తగు బిల్లు తీసుకువచ్చి, చట్టం రూపొందించాలని ఈ లేఖలో వీరిరువురు తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. బుధవారం వారు పంపించిన లేఖ రాజకీయ వర్గాలలో మిగతా2లో...





# తెలుగు రాష్ట్రాల జల వివాదాలకు చెక్

•ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం •సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

**న్యూఢిల్లీ,జూలై16(తెలుగు వెలుగు):** తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామా నాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదా వరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా మిగతా2లో...




## చైనా పర్యటనకు ప్రధాని మోడీ!

# టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల

☛కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన ☛కెటిఆర్‌తో సమావేశమైన సంఘం నేతలు ☛బిఆర్ఎస్‌కు అనుబంధంగా కార్మిక సంఘం




**హైదరాబాద్,జూలై16(తెలుగు వెలుగు):** బిఆర్ఎస్ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిజిబిజికెఎస్ నుంచి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను తొలగిస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు టిజిబిజికెఎస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు టిజిబిజికెఎస్‌ను కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం కెటిఆర్‌తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతలు సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ మిగతా2లో...



# పాకిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు..

## - మరో 24 మంది మృతి

**లాహెూర్,జూలై16(తెలుగు వెలుగు):** పాకిస్థాన్‌లో భారీ వర్షాలతోపాటు వరదలు ముంచెత్తుతున్నాయి. వర్షాల సంబంధిత సంఘటనల కారణంగా గత 24 గంటల్లో పంజాబ్ ప్రావిన్స్‌లో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మంది గాయపడ్డారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మృతుల సంఖ్య ఇప్పటికి 140 కు పెరిగింది. గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా లాహెూర్, పంజాబ్ లోని కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని, మిగతా2లో...




## దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

# ప్రభంజన్ మృతికి కెసిఆర్ సంతాపం



**హైదరాబాద్,జూలై16(తెలుగు వెలుగు):** తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన మేధావి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మరణం పట్ల.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టు మేధావిగా, యాక్టివిస్ట్‌గా ప్రభంజన్ యాదవ్ చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ఢిల్లీలో తాను చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రభంజన్ యాదవ్ ఉద్యమ నిబద్ధత గొప్పదని


మిగతా2లో...



# కాళేశ్వరంలో అవినీతి జలగలు

☛ఎసిబి దాడులతో పట్టుబడుతున్న అధికారులు ☛అవినీతిపై దృష్టి సారించిన ఇడి

**హైదరాబాద్,16(తెలుగు వెలుగు):** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది. ఎసిబి దాడులతో ఒక్కొక్కరి బాగోతం బయట పడుతోంది. అక్రమంగా వందల కోట్లు దిగమింగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మెడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం, మిగతాది 2లో...



# మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

☛కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత

☛పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి

☛ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి,జూలై16(తెలుగు వెలుగు):** మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న మిగతా2లో...

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చర్యలు తీసుకోవాలి: డిప్యూటీ సీఎం భట్టి



# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని సీఎం స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల

(మొదటి పేజీ తరువాయి)

ఎంఎల్‌ఎలు, ఇంఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని కెటిఆర్ దిశానిర్ధేశర చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరపున ఇంచార్జ్‌గా ఇకపై బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారని ప్రకటించారు. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరపున ముందుకు తీసుకుపోవాలని, సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు- తెలిపారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు- అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలని దిశానిర్ధేశర చేవారు. పది సంవత్సరాల బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలని కెటిఆర్ సూచించారు. పది సంవత్సరాల కాలంలో సింగరేణితో పాటు- ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏ-కై-క లక్ష్యంతో కెసిఆర్ పనిచేశారని తెలిపారు. కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ-కరణలను బిఆర్‌ఎస్ తీవ్రంగా వ్యతిరేకించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించినట్లు- పేర్కొన్నారు. సింగరేణి గనుల ప్రైవేటీ-కరణ కోసం బిజెపితో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని తెలిపారు. బొగ్గుగని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుందని వెల్లడించారు. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుందని, ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసినా... చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తుందని తెలిపారు. త్వరలోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని కెటిఆర్ వెల్లడించారు.

# మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు-చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ... కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్ద మనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూని ఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగిం చాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు-, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు- చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయం లో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు-ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటున్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు- వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్‌ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు- కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చర్యలు తీసుకోవాలి: డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్,జూలై16(తెలుగు వెలుగు):** భవిష్యత్ లో ఏర్పడే విద్యుత్ డిమాండ్ ను అధిగమించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్పీడీసీఎల్ లో విద్యుత్ శాఖల ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు అత్యంత నాణ్యమైన కరెంట్ ను రెప్పపాటు కాలంకూడా అంతరాయం లేకుండా ప్రజలకు అందిస్తున్నాం అని చెప్పారు. గత ఏడాది మార్చి 24న 308.45 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేయగా.. ఈ ఏడాది 18 మార్చిన 335.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేయడం జరిగిందని చెప్పారు. ఇది రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యధికం అని అన్నారు.గత ఏడాది మార్చి 8న 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడగా.. ఈ ఏడాది మార్చి 20న 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. సుమారు 2000 మెగావాట్ల అదనపు డిమాండ్ ఏర్పడినప్పటికీ రెప్పపాటు కాలం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయగలిగామని తెలిపారు.రాష్ట్రంలో విద్యుత్ పీక్ డిమాండ్ 2024 నుంచి 9.8 శాతం చొప్పున పెరుగుతోందని.. 2034 నాటికి ఇది 33,773 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని కేంద్ర సంస్థలు విశ్లేషించినట్టు తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు స్థలం కొరత నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న 12.5 మిలియన్ యూనిట్ల ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో 16 మిలియన్ యూనిట్ల పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రెన్యూవబుల్ ఎనర్జీపై పూర్తిగా దృష్టి సారించాలని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్కో సిఎండి హరీష్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో అవినీతి జలగలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ఎ÷-లాట్‌లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి.ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టు-బడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అక్రమ లావాదేవీల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు- ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మొదటిసారిగా ఈడీ నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టు నిధులను అక్రమంగా సొంత కంపెనీల్లో, విదేశీ ఖర్చుల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈడీ, ఏసీబీ నుంచి మురళీధర్ రావు, నూనె శ్రీధర్, హరిరామ్ నాయక్‌లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను కోరనుంది. ఈ విచారణ ద్వారా, ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం, బినామీ లావాదేవీలు, అక్రమ ఆస్తుల సముపార్జన వంటి అంశాలను లోతుగా పరిశీలించనుంది.

# జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత జెకె స్వరూపం మారింది. కేంద్ర పాలిత ప్రాంతం అయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సి ఉంది. లడఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా ఈ లేఖలో తెలిపారు. ప్రధాని మోడీ ఈ విషయాలలో స్పందించాల్సి ఉందన్నారు.గడిచిన ఐదేళ్లుగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు రాష్ట్ర హోదా లేకుండా పోయింది. అక్కడి జనం ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాల్సి ఉందని, జనాభిప్రాయం మేరకు ఇందుకోసం చట్టం తీసుకురావడమే ప్రధాన అంశం అవుతుందని తెలిపారు. జమ్మూకశ్మీరీల డిమాండ్‌లో నిజాయితీ ఉంది. పైగా రాష్ట్రహోదా చట్టబద్ధం. వారి రాజ్యాంగ , ప్రజాస్వామిక హక్కుగా రాష్ట్ర హోదా ఉందని తెలిపారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్రాల హోదా కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. జమ్మూ కశ్మీర్ విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగిందిం. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా ఓ ప్రాంతం రాష్ట్రప్రతిపత్తిని కుదించి కేంద్ర పాలిత ప్రాంతం (యుటి) చేసేశారని విమర్శించారు. ప్రధాని మోడీ పలు సార్లు రాష్ట్ర హోదా కల్పించడం జరుగుతుందని చెప్పారని, 2024 మే 19న భువనేశ్వర్‌లో జరిగిన సభలో ఈ రాష్ట్ర హోదా కల్పిస్తామని చెప్పారని, దీనిని తాము గుర్తు చేస్తున్నామని లేఖలో తెలిపారు.శ్రీనగర్‌లో కూడా మోడీ ఇదేచెప్పారని, పార్లమెంట్‌లో చెప్పినట్లుగానే ఈ హామీ నిలబెట్టుకుంటామని కేంద్రం చివరికి సుప్రీంకోర్టుకు కూడా తెలియచేసుకుందని ఇరువురు నేతలు తెలిపారు. సాధ్యమైనంత వరకూ తొందరల్లోనే పునరుద్ధరణ జరుగుతుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న లడఖ్ ప్రాంతీయుల హక్కులు వారి భూములు, గుర్తింపు, వారి సాంస్కృతిక విశిష్టతల పరిరక్షణకు ప్రత్యేకించి ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకోవల్సి ఉంది. ఇది ఈ యుటిని రాజ్యాంగపు ఆరో షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా సిద్ధిస్తుందని తెలిపారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కాంగ్రెస్ నేతల లేఖ పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో ఈ డిమాండ్‌ను ఖర్గే, రాహుల్ ప్రధానికి తెలియచేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన స్పందించారు.

# చైనా పర్యటనకు ప్రధాని మోడీ!



**న్యూఢిల్లీ,జూలై16(తెలుగు వెలుగు):** ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టులో చైనాకు వెళ్లనున్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సిఒ) సదస్సులో భారతదేశం తరఫున ప్రధాని మోడీ హాజరయ్యే అవకాశం ఉంది. రష్యా అధినేత పుతిన్ ఇతర ప్రముఖ నేతలు హాజరయ్యే సమ్మిట్‌లో భారత ప్రధాని ప్రాతినిధ్యం కీలక పరిణామం కానుంది. 2019 తరువాత మోడీ చైనాకు వెళ్లడం ఇదే తొలిసారి అవుతుంది. 20 దేశాల నేతలు పాల్గొనే సదస్సు నేపథ్యంలోనే భారత్ చైనా ద్వైపాక్షిక సంబంధాల విషయం కూడా ప్రస్తావనకు వచ్చే వీలుంది.గల్వాన్ లోయ వివాదం ఇప్పుడు దలైలామా ఉదంతం ఇతర విషయాల దశలో ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్లడం కీలక పరిణామమే కానుంది. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, ఉద్రిక్తతలు, ట్రంప్ సుంకాల మోతల దశలో షాంఘై సదస్సు కీలక అంతర్జాతీయ స్థాయి సమ్మేళనం అవుతుందని భావిస్తున్నారు. ప్రత్యేకించి ఆసియాలో పరస్పర సహకారం దిశలో చైనా బీ భారత్‌లు ముందుకు సాగేందుకు కూడా ఈ సమ్మిట్ ఓ వేదిక అవుతుందని భారత దౌత్యవర్గాలు విశ్లేషించాయి. చైనా పర్యటనకు ముందు ( మోడీ జపాన్‌లో పర్యటిస్తారు. ఆగస్టులోనే ఈ పర్యటన ఉంది. ఆసియా దౌత్య రంగంలో ప్రధాని మోడీ చైనా జపాన్ పర్యటన పట్ల అంతర్జాతీయ ఆసక్తి ఏర్పడింది.

# పాకిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు..

(మొదటి పేజీ తరువాయి)

గురువారం వరకు ఇవి కొనసాగుతాయని అధికారులు చెప్పారు. లాహోర్‌లో పిడుగు పడి ఇళ్ల పైకప్పులు కూలిన మూడు సంఘటనల్లో 12 మంది చనిపోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఉన్నారు. థోకర్ నియాజ్ బెయిగ్ ఏరియాలో ఈ సంఘటన జరిగింది.ఫైసలాబాద్‌లో ముగ్గురు, పాక్‌పట్టమ్‌లో ఒకామె, ఇద్దరు పిల్లలు చనిపోయారు. షేక్‌పుర, భక్కర్, బాహవలినగర్, షక్కోట్‌ల్లో ఒక్కొక్కరు వంతున ఒకారోలో ఇద్దరు ఇళ్లు కూలి చనిపోయారు. మంగళవారం నేషనల్ డైసాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఎంఎ) వర్షాల వల్ల కలిగే నష్టాలను అంచనా వేసింది. జూన్ 26 నుంచి ఈ సంఘటనల్లో 116 మంది చనిపోయారని తెలిపింది. పంజాబ్ ముఖ్యమంత్రి మర్యం నవాజ్ మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు. సహాయ కార్యక్రమాలు సరిగ్గా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

**● పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్,జూలై16(తెలుగు వెలుగు):** ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్‌ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు.

# ప్రభంజన్ మృతికి కెసిఆర్ సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ అన్నారు. మహాత్మా ఫూలే, అంబేద్కర్ సామాజిక తాత్విక ఆలోచనా దృక్పథంతో, బీసీ కులాల హక్కులు, పురోగతి కోసం నిత్యం తపించే ప్రభంజన్ యాదవ్ మరణంతో తెలంగాణ ఒక గొప్ప తాత్వికున్ని, సామాజిక ఉద్యమకారున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభంజన్ మృతికి కెటిఆర్, హరీష్ రావు, కవిత తదితరులు కూడా సంతాపం తెలిపారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 17 జులై 2025



## పోచమ్మ దేవాలయం బోనాలు పాల్గొన్న కోడూరు శరత్ చంద్ర



**సదాశివపేట జులై 16 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేట 23వ వార్డు రవీంద్ర నగర్ లో పోచమ్మ దేవాలయం బోనాలు కోడూరు శరత్ చంద్ర ముందు ఉండి ఊరేగింపు చేయించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి పోచమ్మ దేవాలయం కమిటీ మెంబర్స్ పాండు నాగరాజు శివ సుధాకర్ రవి సురేష్ భవాని శ్రీను మరియు దేవాలయ కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో జరిగింది మరియు ఇట్టి కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్లు చిరు, కోవూరు శంకర్ గౌడ్, నాగరాజు గౌడ్, గుండు రవి,కాంగ్రెస్ నాయకులు సునంద్, రాములు గౌడ్‌లు పాల్గొన్నారు అమ్మవారి ఆశీర్వాదం అందరిపై ఉండాలని మనసారా కోరుకున్నారు

**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏ ర్గట్ల మండల్)**




తెలంగాణ విశ్వవిద్యాలయం జరిగిన రెండవ స్నాతకోత్సవం లో తెలుగు యం.ఏ (పి జీ) విభాగం లో 2014బి2016 గాను మన రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదుగా శ్రీ మోత్కూరు శ్రావణి విజయ్ గౌడ్ గుమ్మిర్యాల్ నాగేంద్ర నగర్ స్కూల్ అసిస్టెన్సుగారు గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది.కృషి పట్టుదల ఆత్మ విశ్వాసం ఉంటె ఏదైనా సాధించవచ్చు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం మరియు భర్త సహకారం ఉండటం వల్ల నేను గోల్డ్ మెడల్ సాధించగలిగాను....అని మోత్కూరు శ్రావణి విజయ్ గౌడ్ గారు అన్నారు.

## పెద్దవాగు ప్రాజెక్ట్ రింగ్‌బండ వద్ద రక్షణ చర్యలు




**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పెదవాగు ప్రాజెక్టును బుధవారం ఇరిగేషన్ అధికారులు సందర్శించారు. పెదవాగు ప్రాజెక్టు వద్ద గత ఏడాది వర్షాలతో రింగ్‌బండ కొట్టుకుపోవడంతో ప్రస్తుతం అటువంటిది పునరావృతం కాకుండా రక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా దాదాపు 1000 ఇసుక బస్తాలతో రింగుబండకు బలం చేకూర్చే విధంగా కట్టవద్ద ఏర్పాటు చేయనున్నట్లు ఇరిగేషన్ డిఇఇ కృష్ణ తెలిపారు. ప్రస్తుతం 250 ఇసుక బస్తాలను పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామకృష్ణ, ఎఇఇ తదితరులు ఉన్నారు.

## యువనేత గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

### - అయ్యవారి పల్లిలో ఘనంగా బోనాల సందడి

అయ్యవారిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నేత గోటిక గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గోపాల్ రెడ్డి మిత్రబృందం ఆధ్వర్యంలో జరిగిన బోనాల సంబరాలు పలువురు గ్రామ యువకులు పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభమై ప్రతి ఇంట్లో అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని ప్రజలందరూ సుఖ సంతోషాలతో గ్రామం వర్ధిల్లుతుందని గోపాల్ రెడ్డి తెలిపారు. బోనాలకు సహకరించిన గ్రామ ప్రజలకు పెద్దలకు మహిళలకు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు..



## నేటి తరానికి మార్గదర్శకులు పడాల అమ్మిరెడ్డి: మర్రెడ్డి శ్రీనివాసరావు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**నీతి, నిజాయితీతో రాజకీయాలు నడిపిన నిజమైన ప్రజా నేత దివంగత మాజీ ఎమ్మెల్యే పడాల అమ్మిరెడ్డి అని, ప్రస్తుత తరానికి మార్గదర్శకులని జనసేన పార్టీ అధికార ప్రతినిధి మర్రెడ్డి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం అనపర్తి జిబిఆర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన పడాల అమ్మిరెడ్డి 39వ వర్ధంతి సభా విశిష్ట అతిథిగా మర్రెడ్డి శ్రీనివాస్ పాల్గొని అమ్మిరెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆత్మీయ అతిథి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి మాజీ దివంగత ఎమ్మెల్యేలు నల్లమిల్లి మూలారెడ్డి, పడాల అమ్మిరెడ్డి ఎనలేని కృషి చేశారని నేటి యువతరానికి మార్గదర్శకులని చెప్పారు.మరో ఆత్మీయ అతిథి మాజీ జెడ్పి ప్రతిపక్ష నేత సత్తి రామారెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం అభివృద్ధిలో పడాల అమ్మిరెడ్డి కృషి వెల కట్టలేనిదని కొనియాడారు.మాజీ జడ్పిటిసి పడాల వెంకట రామారెడ్డి మాట్లాడుతూ నిస్వార్ధ సేవ, అంకిత భావం నా తండ్రి అమ్మిరెడ్డి నుండి నేర్చుకున్నానని ఆనాటి రాజకీయాల్లో ఒక నూతన వరవడిని సృష్టించిన, మంచి వ్యక్తిత్వం గల నాయకుడు అమ్మి రెడ్డి అని పేర్కొన్నారు. ఇంకా పలువురు వక్తలు,అమ్మిరెడ్డి అభిమానులు మాట్లాడుతూ ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న ఏనాడు అహంకారంతో వ్యవహరించని నాయకుడు,గొప్ప వ్యక్తిత్వం కలిగిన నేత అమ్మిరెడ్డి అని అటువంటి నేత మన మధ్య లేకపోవడం బాధాకరమని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మిరెడ్డి మనవడు పడాల అభి రామారెడ్డి, జిబిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి,తేతల రామిరెడ్డి మంగయ్యమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధినేత తేతలి నారాయణరెడ్డి, అనపర్తి మండలం జనసేన అధ్యక్షులు కర్రి ప్రసాదరెడ్డి, రంగంపేట జనసేన ఇంచార్జ్ గిరజాల సత్తిబాబు, జిపిఆర్ విద్యాసంస్థల డైరెక్టర్లు బి రత్నారెడ్డి, గొలుగూరి జగన్నాథరెడ్డి, ఎస్ వి వి సత్యనారాయణ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పిఆర్ఎల్ స్వామి, పేరా రామచంద్రపురం ఉపసర్పంచ్ కర్రి శ్రీనివాసరెడ్డి, కర్రి రామారెడ్డి (చినబాబు), బిక్కవోలు టిడిపి ఇన్చార్జ్ పల్లె శ్రీనివాసరెడ్డి, రాయవరం వైసిపి నేత పడాల కమలారెడ్డి, నియోజవర్గ వెలమ సంఘ అధ్యక్షులు కర్రి శ్రీను తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పద్మశాలి భవనాన్ని పద్మశాలి కుల దైవానికి సంబంధించిన కొందరు వ్యక్తులు మాదేనని మాపైన చేస్తున్న దౌర్జన్యం పై చట్టపరమైన చర్య తీసుకోవాలి



**సదాశివపేట జూలై 16 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణంలోని పద్మశాలీలందరికీ సంబంధించిన పద్మశాలి భవనాన్ని గొల్ల కేరి పద్మశాలి కుల దైవానికి సంబంధించిన కొందరు వ్యక్తులు మాదేనని మాపైన చేస్తున్న దౌర్జన్యం పై చట్టపరమైన చర్య తీసుకొని పట్టణ పద్మశాలి కుల దైవానికి సహాయం చేయుట గురించి విజ్ఞప్తి. సదాశివపేట పట్టణంలో పద్మశాలీలకు సంబంధించిన గతంలో నాలుగు కులదైవాలు ఉండేవి అలాంటి సమయంలో పట్టణంలోని అన్ని కులదైవాలకు సంబంధించిన పెద్దమనుషులు మా కులము యొక్క అభివృద్ధి కొరకు గొల్ల కేరి యందు కొంత స్థలము ఖరీదు చేసి ఉంచారు. ఈ స్థలము సదాశివపేట పద్మశాలి అందరికీ సంబంధించినవి దీనినే ధ్రువపరిచే డాక్యుమెంటు నెంబర్ 131/1982 ఇప్పి స్థలం మున్సిపాలిటీ యందు పద్మశాలి యువజన సంఘం పేరుపైన మ్యుటేషన్ కాబడి ఉన్నది. అయితే దీనిని గొల్ల కేరి లోని చింత గోపాల్ తండ్రి చింత నాగభూషణం మధునాల నర్సింహులు తండ్రి మధునాల ముత్తయ్య చింత ఆనంద్ తండ్రి శ్యాం రావు అనే వ్యక్తులు ఇది మాదే అని వాదిస్తున్నారు మేము వెళ్లి ఇది అందరికీ సంబంధించినదని చెబితే మాపై దౌర్జన్యం చేస్తున్నారు ఎక్కడికి వెళ్తారో వెళ్ళండి ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి ఇది మాదే అని మూరంగా వాదిస్తున్నారు. కావున తమరు మాకు రక్షణ కల్పించి మాకు న్యాయం చేయగలరని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కి మనవి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి అధ్యక్షులు విశ్వనాథం, కోశాధికారి గుండు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి నక్క పప్పీ, మునిపల్లి రామకృష్ణ, గుండు రవి, పట్నం సురేష్, గున్నాల సత్యం, గడీల బాబు, పొన్న మారుతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి: ప్రావిణ్య, జిల్లా కలెక్టర్

- గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం ను తనిఖీ చేసిన కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా జులై 16 తెలుగు వెలుగు ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలో సమర్థులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వారు విద్యార్థులకు ప్రాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.బుధవారం పటాన్చెరు లోని గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టోరూమ్ షోరూమ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్య ద్వారా ఆంగ్ల భాష పై విద్యార్థులకు పట్టువచ్చేలా చర్యలు తీసుకున్నది అన్నారు.ప్రాథమిక దశ నుండి ఆంగ్ల విద్యను బోధించడం ద్వారా కార్పొరేట్పాఠశాలలవిద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించే అవకాశం ఉందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల లోవిద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.




## 2025 PRTU సభ్యత్వ నమోదు..

- PRTUతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం






**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల మండలం) :** 2025 సంవత్సరానికి PRTU సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ZPHS ఏర్గట్ల పాఠశాలలో జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి,కిషన్ గార్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి ట్రాన్స్ఫర్లు , పదోన్నతులపై సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించడం జరిగిందని త్వరలోనే ఉపాధ్యాయులు కోరుకునే విధంగా ఆదేశాలు జారీ అవుతాయని, ప్రత్యేక అంశం ఐన 2003 DSC%ఉపాధ్యాయులకు OPSకి సంబంధించి క్యాబినెట్ కమిటీ తో చర్చించడం జరిగిందని ఫైల్ ఫైనాన్స్ సెక్రటరీ రాయ రవి గారి దగ్గర ఉందని త్వరలోనే వారు కోరుకున్న విధంగా న్యాయం జరుగుతుందని, అలాగే రానున్న రోజుల్లో ప్రభుత్వ మానిఫెస్టో లో పెట్టిన CPS రద్దు PRTU బాధ్యత అని పూర్తి హామీ ఇవ్వడం జరిగింది..ప్రభుత్వంతో జరిగిన చర్చల విధముగా ZPGPFకి సంబంధించిన పెండింగ్లో ఉన్న బడ్జెట్ రిలీజ్ కానుందని...PRTU అందరినీ కలుపుకొని అన్ని కేటగిరీల ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక పెద్ద సంఘం అని తెలియజేశారు....ఈ కార్యక్రమంలో ఏర్గట్ల మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దశందర్, గటాడి భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్, జిల్లా కార్యదర్శి సాదుల గంగాధర్, మండల అసోసియేట్ అధ్యక్షులు మైసాల సుధాకర్ ,మండల కార్యదర్శి ఇమాముద్దీన్, మహిళా ఉపాధ్యక్షురాలు మమత ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## ఇదేం కర్మ...

- మున్సిపాలిటీ వచ్చింది మురికి నీరు నిలిచింది
- రోడ్ల పై ప్రవహిస్తున్న మురికి నీరు
- గోడు చెప్పుకోవడానికి అధికారే కరువు



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో బొంతపల్లీ పారిశ్రామిక వాడలో పరిస్థితి అస్త వేస్తంగా మారింది ఎక్కడ పడితే అక్కడే పేరుకు పోయిన చెత్త ఎటుచూసిన రోడ్ల పై ప్రవహిస్తున్న మురికి నీరు రోడ్ల పరిస్థితి చెప్పాల్సిందే లేదు చెత్తతో నిండి పోయి,దర్శనమిస్తున్నాయి మున్సిపాలిటీ కావడమే బొంతపల్లి కి పట్టిన కర్మన అన్నట్టు ఉంది అంటునారు నేటి జనులు.**లోబో దిబోలిఅన లాభమే లేదు** ఇప్పటివరకు గ్రామపంచాయతీలో ఉన్నప్పటికిని గ్రామం పరిశుభ్రంగా ఉండేది. పరిశుద్ధ కార్మికులు కనిపించేవారు పని చేసేవారు కానీ ఇప్పుడు చెప్పుకునే నాథుడే లేక ఎవరిని ప్రశ్నించాలో తెలియక గ్రామపంచాయతీ నిలయం వద్ద ఎవరు అందుబాటులో లేక గ్రామస్తులు లబోదిబోమని మొత్తుకున్న ఎవరు పట్టించుకోని వైనం గా మారింది మున్సిపాలిటీ రావడం మా పాలిటి శాపం అంటున్నారు గ్రామస్తులు **అధికారుల పని ఏంటి**మునుపటి బొంతపల్లి గ్రామం మున్సిపాలిటీ మునుపటి బొంతపల్లి గ్రామం ప్రస్తుత గుమ్మడిదల మున్సిపాలిటీలో అధిక ఇండస్ట్రియల్ పరిశ్రమలు ఉండడం వల్ల మున్సిపాలిటీ పన్నులు వసూలు చేయడంలో నిమగ్నమయ్యారా కోట్ల రూపాయల బకాయి వసూలు మున్సిపాలిటీ లోకి తరలించేస్తున్నారా గ్రామ అభివృద్ధిలో శూన్యం పన్ను వసూల్లో మాత్రం పకడ్బందీ ఇదే అధికారుల తీరు అని కొందరు యువకులు తెలుగు వెలుగుతో చెప్పుకుంటూ వాపోయారు

## ప్రజా అలోచనకు అనుకూలంగా పాలన: మనోజ్ రెడ్డి



**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి అన్నారు. బుధవారం అనపర్తి మండలం పీరా రామచంద్రపురంలో "సుపరిపాలనలో తొలి అడుగు"కార్యక్రమంలో భాగంగా మనోజ్ రెడ్డి ఈ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ ఏడాది కాలంలో సుమారు రూ.6 కోట్ల 33 లక్షలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని మనోజ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సబ్బెళ్ళ సత్యనారాయణ రెడ్డి (సత్య),ఉప సర్పంచ్ కర్రి శ్రీనివాసరెడ్డి,మాజీ జెడ్పీటీసీ కర్రి శేషారత్నం, మామిడిశెట్టి శ్రీను, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మరియు తీన్మార్ మల్లన్న టీం సభ్యులనీ సన్మానించిన జ్యోతి పండాల్



**సంగారెడ్డి జిల్లా జులై 16 తెలుగు వెలుగు ప్రతినిధి:** జ్యోతి పండాల్ తన నివాసంలో ఎమ్మార్పీఎస్ మరియు తీన్మార్ మల్లన్న టీం సభ్యులని సన్మానించడం జరిగింది. 30 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేసి ఏ బి సి డి ఎస్సీ వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ కి అండగా ఉండి వారికి సహాయం అందించి, అలాగే మొన్న మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకను జరుపుకున్న సందర్భంగా పార్టీలకి అతీతంగా అందరి నాయకులను పిలిచి సన్మానించి వారి మంచి మనసుని చాటుకున్నారు, వారి మంచి మనసుని అభినందిస్తూ మన జహీరాబాద్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులని మరియు ఇన్చార్జిలందరినీ కూడా సన్మానించడం జరిగింది. అలాగే మొన్న జరిగిన తీన్మార్ మల్లన్న బీసీ మీటింగ్ కి చాలా కృషి చేసి ఆ మీటింగ్ని చాలా విజయవంతం చేసినందుకు గాను తీన్మార్ మల్లన్న టీం సభ్యులకి కూడా సన్మానం జరిగింది. ఒక్క దెబ్బకి రెండు పిట్టలు అన్నట్టుగా ఒక చిన్న గ్రామంలో ఒక్క మీటింగ్ తో రెండు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించి మన జహీరాబాద్ పేరుని ఎక్కడికో తీసుకెళ్లిన పవర్ ఫుల్ టీం కి జ్యోతి పండాల్ అభినందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యోతి పండాల్, తీన్మార్ మల్లన్న టీం జహీరాబాద్ ఇన్చార్జి నరసింహ, శ్రీకాంత్, హనుమంతు, రాకేష్, ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్, జయరాజ్ మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, నిర్మల్ కుమార్ మాదిగ మొగుడంపల్లి ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్, టింకు మాదిగ జహీరాబాద్ మండల ఇన్చార్జ్ ఎమ్మార్పీఎస్, సుకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యదర్శి జహీరాబాద్, జీవన్ మాదిగ ఎమ్మార్పీఎస్, రాఘవులు, సాయికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ రంగంలో మహిళల వాటా సాకారం దిశగ కాంగ్రెస్ పార్టీ



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జులై 16:** ఝరాసంగం మండల కేంద్రంలో మహిళ ముఖ్య కార్యకర్తల సమావేశం, మండల ముఖ్య నాయకురాలు మమత అధ్యక్షతన కారిక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కారిక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి. అస్మా మాట్లాడుతూ. మహిళల అత్యున్నతకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక సంక్షేమ పథకాలను అందిస్తుంది. మహిళల నేతృత్వంలోని స్వయం సహాయక బృందాలు, మహిళలకు ఉద్దేశించిన పొదుపు పథకాలు, తక్కువ వడ్డీకి రుణ సదుపాయాలు అందుబాటులోకి తేవడం వంటివి ఆర్థిక స్థితిగతులలో మార్పులు తేవడం ప్రారంభించాయి. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాల వల్ల లక్షలాది మంది గ్రామీణ మహిళలు జీవనాధారం కోసం వేటిపైనో ఆధారపడటం నుంచి తామే పది మందికి ఉపాధి కల్పించగల సంస్థలను నడిపే స్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుంది. ఝరాసంగం మండలంలోని ప్రతి గామ గ్రామాన మహిళా కాంగ్రెస్ కమిటీలు త్వరగా పూర్తి చేయాలని మండల ముఖ్య నాయకురాలైన మమతకు సూచిస్తూ, ప్రతి మహిళా కాంగ్రెస్ పార్టీలో భాగ్యస్వామ్యమవ్వాలని మహిళలు ప్రత్యక్ష రాజకీయాలలోకి రావాలని శ్రీమతి అస్మా కోరారు. ఈ కారిక్రమంలో వివిధ గ్రామాల నుంచి మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు ఫరీనా, సంగీత, నాగరాణి, నర్సమ్మ, పుష్పలత, అనిత, నింగమ్మ, ఉమారాణి, అంజలి, మాధవి, మంజుల, స్వప్న, పాల్గొన్నారు.

## పానుగంటి రాణికి డాక్టరేట్..

- సన్మానించిన పలువురు కాలనీ వాసులు, నేతలు..
- షాద్‌నగర్‌కు గర్వకారణం..



**షాద్‌నగర్, జూలై 16 :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని శ్రీనివాస కాలనీకి చెందిన పానుగంటి రాణి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ప్రతిష్టాత్మక డాక్టరేట్ (పీహెచ్.డి) పట్టా పొందారు. ఈ సందర్భంగా ఆమెను కాలనీ వాసులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్‌లో అసోసియేట్ ప్రొఫెసర్ డా. నథానియేల్ పర్యవేక్షణలో రాణి తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ఆమె "ఇన్వెస్టిగేషన్ ఆఫ్ స్ట్రక్చరల్, ఎలక్ట్రికల్ అండ్ మాగ్నెటిక్ ప్రాపర్టీస్ ఆఫ్ రేర్ ఎర్త్ (సీరియం, గాడోలీనియం, డిస్ప్రొజియం) డాప్డ్ నికెల్-జింక్ నానో ఫెరైట్స్" అనే అంశంపై లోతైన అధ్యయనం చేసి తన థీసిస్‌ను సమర్పించారు. పీహెచ్.డి పూర్తి చేయడానికి ముందు, పానుగంటి రాణి నాగర్‌కర్నూల్ జిల్లాలోని గిరిజన గురుకుల డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆమె కేశంపేట మండలం కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా తమ సేవలను అందిస్తున్నారు. రాణి సాధించిన ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని శ్రీనివాస కాలనీ వాసులు, మాజీ కౌన్సిలర్ శాంతమ్మ కుమారులు బిఎస్ సుదీర్, సుమదీర్ (బబ్లు), కాట సుదీర్, ప్రవీణ్, అనిల్, శ్రీకాంత్ గౌడ్, కార్తీక్, పానుగంటి రమేష్, లింగం కుటుంబ సభ్యులు ఆమెను సన్మానించి అభినందించారు. పానుగంటి రాణి సాధించిన ఈ డాక్టరేట్ షాద్‌నగర్ పట్టణానికి గర్వకారణంగా నిలిచింది.

## పుణ్యక్షేత్రలను దర్శించుకొనుటకు స్పెషల్ దైవ దర్శనం టూర్ ప్యాకేజీ

**సంగారెడ్డి జిల్లా జూలై 16 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి డిపో నుంచి దైవదర్శన టూర్ ప్యాకేజీలుసంగారెడ్డి పట్టణ పరిసర ప్రాంతంలోని ప్రజలు పుణ్యక్షేత్రలను దర్శించుకొనుటకు స్పెషల్ దైవ దర్శనం టూర్ ప్యాకేజీ లు తీసుకొచ్చినట్లు సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తేదీ 22.07.2025 మంగళవారం రోజు ఉదయం 06:00 గంటలకు సంగారెడ్డి నుండి బయలుదేరి అదే రోజు రాత్రి 10 గంటలకు సంగారెడ్డి చేరుకుంటుందని సంగారెడ్డి నుండి బయలుదేరి వర్గల్ సరస్వతి అమ్మవారి టెంపుల్ యాదగిరిగుట్ట టెంపుల్ స్వర్ణగిరి టెంపుల్ దేవాలయాలను ఒకేరోజు దర్శించుకునేందుకు ఎక్స్ప్రెస్ లో కేవలం పెద్దలకు 500 పిల్లలకు 350 రూపాయలు అని తెలిపారు. రెండవ ప్యాకేజీ సంగారెడ్డి నుండి బయలుదేరి ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, కొండగట్టు ఆంజనేయస్వామి టెంపుల్, వేములవాడ రాజారాజేశ్వరి దేవాలయంనుదర్శించుకుంటూ ఎక్స్ప్రెస్ ప్యాకేజీ రెండురోజులకు గాను పెద్దలకు 900/-పిల్లలకు 600 /- చెల్లించాలని సూచించారు. తేదీ 25.07.2025 శుక్రవారం రోజు రాత్రి 10:00 గంటలకు సంగారెడ్డి నుండి బయలుదేరి 26.07.2025 శనివారం రోజు రాత్రి 8:00 గంటలకు సంగారెడ్డి చేరుకుంటుందనితేదీ 29.07.2025 మంగళవారం రోజు రాత్రి 10:00 గంటలకు సంగారెడ్డి నుండి బయలుదేరి 30.07.2025 బుధవారం రోజు రాత్రి 8:00 గంటలకు సంగారెడ్డి చేరుకుంటుందనిసంగారెడ్డి పట్టణ పరిసర ప్రాంతంలోని ప్రజలు భక్తులు ఈ సదవకాశం వినియోగించుకొని పైన దేవాలయలను దర్శించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ 9959226267 9398690602, 7382831275. 99669 07299 సంప్రదించాలని కోరారు. పి. ఉపేందర్. డిపో మేనేజర్ సంగారెడ్డి డిపో.

## పెనుమర్తి బుజ్జిబాబుకి గౌరవ డాక్టరేట్



**తెలుగు - వెలుగు, తూ.గో జిల్లా బ్యూరో (అనపర్తి):** విజయనగరం గురజాడలోని జేఎన్టీయూ నుంచి పీహెచ్డీ పూర్తి చేసిన అనపర్తి మండలం పీరా రామచంద్రపురం కు చెందిన పెనుమర్తి బుచ్చిబాబు కు జేఎన్టీయూ వీసీ ప్రొఫెసర్ డి. రాజ్యలక్ష్మి చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు రిజిస్టర్ ప్రొఫెసర్ జయ సుమ ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయం నుంచి అన్ని అకాడమిక్ పరిశోధన ప్రమాణాలను బుజ్జిబాబు విజయవంతంగా పూర్తి చేశాడని ఆమె తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పేరా రామచంద్రపురం గ్రామానికి చెందిన పెనుమర్తి బుజ్జిబాబు సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సుదీర్ఘ కాలం నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఉన్నత విద్యలో భాగంగా జేఎన్టీయూ విజయనగరం నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ భాగంలో పెర్ఫార్మన్స్ వేల్యూషన్ ఆఫ్ డిజిటల్ ఐఐఆర్ ఫిల్టర్ ఫర్ లో పవర్ అప్లికేషన్‌లి అంశంపై పరిశోధన చేసి పీహెచ్డీ పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఈ పరిశోధనను అంతర్గత, బాహ్య పరిశీలకుల నుంచి ప్రశంసలు లభించాయన్నారు. బుజ్జి బాబు చేసిన పరిశోధన ఫలితాలు సంబంధిత రంగాల్లో నూతన ఒరవడిని చూపగలదని కొనియాడారు. బుజ్జిబాబు పీహెచ్డీ డాక్టరేట్ సంపాదించడంతో ఆయనకు మందపల్లి సత్తిబాబు, రెడ్డయ్య, రమేష్, తేజ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

## మా పట్టా భూమిలో దౌర్జన్యంగా మట్టినీ తరలిస్తున్న వైనం

- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు
- రాష్ట్ర ముఖ్యమంత్రిని, శాసనసభాపతిని కలిసి నా సమస్యను వివరిస్తా



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 16 తెలుగు వెలుగు:** వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు, అతని అనుచరులు కలిసి తన భూమిలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని రైతు మహమ్మద్ ఖలీల్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో సర్బన్ పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఖలీల్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరూర్ మండలం అంతారం గ్రామంలో గల సర్వే నెంబర్ 29,30,31,33,40,42 లలో 35 ఎకరాలు భూమిని గతంలో కొనుగోలు చేశానని అన్నారు. మా భూమిలో అక్రమంగా అధికార పార్టీ నాయకుడు పట్లోళ్ల రఘువీర రెడ్డి సర్వేనెంబర్ 30, 33లలో ఎకర 20 గుంటలలో మైనింగ్ జరుపుతూ మమ్మల్ని ఆయన అనుచరులతో కలిసి బెదిరిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇట్టి విషయం ధరూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడంతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశానని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించడం లేదని, అధికార పార్టీ నాయకులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. డయల్ 100 కు కాల్ చేయగా ధరూర్ సిఐ ఎఫ్ ఐ ఆర్ నెంబర్ (16)2025 ఎఫ్ఐఆర్ చేశారనీ , ఇప్పటివరకు అక్రమ మైనింగ్ తవ్వకాలు ఆపడం లేదని, మండల తహసిల్దార్ కు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మైనింగ్ మాఫియా నుండి తన భూమి తనకు అప్పగించాలని ఆయన అన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. ఈ మీడియా సమావేశంలో న్యాయవాది రవికుమార్ మమ్మద్ కలీం, ఎంఐఎం నాయకులు, ఖలీముద్దీన్, షేక్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా "ఆనంద్" నియామకం పట్ల హర్షం



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా పందిరి ఆనంద్ నియమితులయ్యారు. బుధవారం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ గా నియమితులైన పందిరి ఆనంద్ ను మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అభినందించారు. ఆనంద్ నియామకం పట్ల అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, జడ్పిటిసి వేపకాయల రాంబాబు, పార్టీ రంగంపేట మండల ఇన్చార్జ్ నల్లమిల్లి మురళీమోహన్ బాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి కోఆప్షన్ మెంబర్ లంక చంద్రన్న, మండల పరిషత్ అధ్యక్షురాలు రిమ్మలపూడి శ్రీదేవి వెంకటేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొల్లాటి ఇజ్రాయిల్, గోవిందరాజులు, పాలాటి నాగేశ్వరరావు, అడబాల వెంకటేశ్వరరావు, పోతుల బుల్లి రాజు, అడబాల వెంకటేష్, పోతుల బుల్లిరాజు, మత్స వీరభద్రరావు, అప్పారావు, మట్ట శ్రీను తదితరులు హర్షం వ్యక్తంచేశారు.


## డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి...

- ఫరూక్ నగర్ టీఎస్ యుటిఎఫ్ శాఖ డిమాండ్
- డిప్యూటేషన్ల రద్దుపై ఎంఈఓకు వినతి పత్రం అందజేసిన టిఎస్ యుటిఎఫ్



ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మౌఖిక డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని ఫరూఖ్ నగర్ మండల టిఎస్ యుటిఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల డిప్యూటేషన్, సర్దుబాటుల అంశాలను సంబంధించి ఫరూక్ నగర్ మండల ఎంఈఓ మనోహర్ కు స్థానిక టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ నేతలు బుధవారం వినతిపత్రం అందజేశారు. పరువులు మాట్లాడుతూ... డిప్యుటేషన్ల ద్వారా విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దీనిని అరికట్టాలని వారు కోరారు. అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ వెలజర్ల పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల ఉత్తర్వులను రద్దు చేయాలని, అక్కడి విద్యార్థులకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలని వారు కోరారు. ఉపాధ్యాయుల సర్దుబాటును విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తికి తగిన విధంగా సవరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ నేతలు ఎన్ నరసింహులు, బి సత్యం, ఎస్ మహేష్, కృష్ణ, బాలయ్య తదితరులు ఉన్నారు.

## ఐఐటీ ర్యాంకర్ వైష్ణవిని సన్మానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



ఫరూఖ్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామంలో మొగిలిగిద్ద పాండు ,శివలీల దంపతుల కుమార్తె వైష్ణవి ఐఐటిలో మంచి ర్యాంక్ సాధించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు కిషన్ నగర్ లోని వారి స్వగృహంలో వైష్ణవిని సన్మానించి అభినందించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఆడపిల్ల చదువు అవనికి వెలుగు అని, ఆడపిల్లలు పట్టుదలతో, ఓపికతో చదివితే విజయం మీ బానిస అవుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలలుగన్న భేటీ బచావో బేటి పడావో నినాదం వైష్ణవి లాంటి బాలికల్లో స్ఫూర్తిని నింపిందని అన్నారు. భవిష్యత్తులో వైష్ణవి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్ , మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, చిట్టెం లక్ష్మికాంత్ రెడ్డి, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, విట్యాల నర్సింలు, కావలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి దోహదం

### వివేక్ వెంకటస్వామి, జిల్లా ఇన్చార్జి మంత్రి. రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి








**సంగారెడ్డి జిల్లా జూలై 16 తెలుగు వెలుగు ప్రతినిధి:** స్వయం సహాయక సంఘాల మహిళల ను కోటీశ్వరులుగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం: దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాము. రెండు పడక గదుల ఇండ్లు ఇస్తామంటూ పదేళ్లపాటు రాష్ట్ర ప్రజలను మోసం చేసింది గత ప్రభుత్వ నాయకులు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం10 సం " రాల పాలనలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.జిల్లాకు 13000 కొత్త రేషన్ కార్డుల మంజూరు.త్వరలో లబ్ధిదారులకు పంపిణీ.మంత్రుల చేతుల మీదుగా వడ్డీ రాయితీ చెక్కుల పంపిణీ.స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులు గా మార్చాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లు అన్నారు.బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి వారు టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య లతో కలిసిముఖ్య అతిథులు హాజరై మాట్లాడారు.ఈ సందర్భముగా కార్మిక ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక స్థలంబన కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు . గత ప్రభుత్వం పది సంవత్సరాలపాటు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేస్తామంటూ కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీశారు. తప్ప ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూములు ఇవ్వలేదన్నారు. కానీ మాన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. గత పది సంవత్సరాలలో జిల్లాలో, రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డును గత ప్రభుత్వం ఇవ్వలేదని కానీ మన ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సంగారెడ్డి జిల్లాకు 13వేల పైచిలుకు రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీ కార్డు హామీల్లో భాగంగా ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 200 యూనిట్ల ఫ్రీ కరెంటు గ్యాస్ సిలిండర్ పై రూ. 500 రాయితీ, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల్లో స్వయం సహాయక సంఘాల మహిళలతో మౌలిక వసతుల మెరుగు కోసం కృషి స్వయం సహాయక సంఘాల మహిళలకు ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో క్యాంటీన్ల ఏర్పాటు రాష్ట్రంలోని మొదటి పెట్రోల్ పంపు సంగారెడ్డిలో ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక స్వాలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మహిళలు తో పాఠశాల గదుల నిర్మాణం కళాశాల గదుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు సైతం మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత తో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారన్నారు. స్వయం సహాయక సంఘాలసభ్యులను వ్యాపారవేత్తలుగా మార్చడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సులను మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఒక స్వయం సహాయక సంఘం మహిళ గతంలో లక్ష రూపాయలు రుణం తీసుకున్నారని , ఈరోజు సంఘాలకు 20 లక్షల లోన్ ఇవ్వడానికి బ్యాంకు వారు రెడీగా ఉన్నట్లు చెప్పడం నాకు ఎంతో సంతోషంగా వచ్చి ఉందని మంత్రి తెలిపారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలతో మహిళలు వ్యాపారాలు చేసి రాణించి రుణాలు కట్టి ఇంకా ఎక్కువ రుణాలు తీసుకొని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఈ సందర్భంగా మహిళలకు మంత్రి వివేక్ సూచించారు. ఆర్థిక క్రమశిక్షణతోనే మహిళా సంఘాల సభ్యులు ఎదగడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు వెలుగులు పంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అప్పుల పాలైనప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక వైపు చక్కదిద్దుతుంది ఒక్కొక్కటిగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సైతం నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేయూత పథకం ద్వారా గత 25 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి దామోదర్ నరసింహ తెలిపారు. పొదుపు సంఘాలను ఏకం చేసి ఆర్థికంగా ఎదిగేలా రెండు వేల సంవత్సరం నుండి అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు చేపట్టినట్లు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. 23 వేలకు పైగా ఉన్న స్వయం సహాయక సంఘాలకు రూ 30 కోట్ల వడ్డీ లేని రుణాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా ఒక పెద్ద పౌల్ట్రీ పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రభుత్వం జిల్లా మండల సమైక్యలకు సహకరిస్తున్నారు . జిల్లాలోని జాతీయ రహదారుల వెంట అరేకరం నుంచి రెండు ఎకరాలు స్థలం వరకు ఆయా మండలాల చెందిన మండల సమైక్యలకు లేదా జిల్లా సమైక్యలకు అందజేసి ఆ ప్రాంతాలలో పెట్రోల్ పంపులు ఏర్పాటు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులకు సూచించారు.సంగారెడ్డి జిల్లా మొట్టమొదటి పెట్రోల్ బంక్ మహిళలే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . స్వయం సహాయక సంఘాల మహిళలకు ఎరువులు మందులు పిచికారి కోసం వినియోగించే డ్రోన్లు,ఓం మహిళా క్యాబ్ డ్రైవర్ల శిక్షణ లాంటి కార్యక్రమాలు జిల్లాలో వినూత్నంగా చేపట్టి రాష్ట్ర ంలోనే ఆదర్శంగా నిలిచినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలోని 23 వేల స్వయం సహాయక సంఘాలకు 30 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరైనట్లు తెలిపారు. ఏడాది 460 ఇందిరా మహిళా శక్తి యూనిట్ల ఏర్పాటు కోసం ప్రణాళికల రూపొందించినట్లు తెలిపారు చిన్న చిన్న వ్యాపారాలను పెద్దపెద్ద వ్యాపారులుగా మార్చడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం తోడ్పాటు అందిస్తుంది అన్నారు ఒకరికొకరు సహాయం చేసుకోవాలి మరియు మీకు మెప్మా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించేలా ప్రభుత్వం తరపున చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనికి తోడు అదనంగా బీమా కూడా మహిళా స్వయం సహకార సంఘాల సభ్యులకు అందుబాటులో ఉందన్నారు. మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు చేసినట్లు ఇప్పటివరకు జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 26 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు మహిళా సంఘాలు ముందుకు వస్తే భవిష్యత్తులో అన్ని కేజీబీవీలు ఇంటర్మీడియట్ కళాశాలలో ఒకటి నుండి మూడు కోట్ల వరకు ఉన్న భవన నిర్మాణం పనులు సైతం అప్పగించేలా చర్యలు తీసుకుంటామన్నారు మహిళా శక్తి సమూహాల ద్వారా భవిష్యత్తులో అన్ని రకాల అభివృద్ధి పనులు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు . ఇప్పటికే జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు మహిళా శక్తి మరియు మహిళా సమూహాల ద్వారా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు జిల్లాలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో కూడా విజయవంతంగా నడుపుతున్నట్లు తెలిపారు . మహిళా పెట్రోల్ బంక్ ద్వారా నెలకు దాదాపు ఐదు లక్షలవరకు సంపాదిస్తున్నట్లు తెలిపారు . జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మహిళా స్వయం సహాయకార సంఘాల ద్వారా స్కూల్ యూనిఫార్మ్ కుట్టించి సకాలంలో పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా నూతన రకాల వ్యాపారాలు చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రణాళికల రూపొందిస్తున్నట్లు తెలిపారు వాటిని రుణాలు బ్యాంకు రుణాలు శ్రీనిధి రుణాలు రకరకాల రుణాలను సకాలంలో అందించి స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధి కోసం సహకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం మంత్రుల చేతులమీదిగా సంగారెడ్డి నియోజక వర్గం లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను , మహిళా సంఘ సభ్యులకు ఋణ భీమా మరియు ప్రమాద భీమా చెక్కులను, మహిళాసంఘాలకు బ్యాక్ లింకెజీ ఋణాలను , అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , పి డి డి ఆర్ డి ఓ జ్యోతి , తదితరులు పాల్గొన్నారు

---

# కోటిమంది మహిళలను లక్షాదికారులను చేయడమే లక్ష్యం: మంత్రి





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** కోటి మంది మహిళలను లక్షాధికారులను చేయడమే తమ ప్రభుత్వ బాధ్యతని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో నిర్వహించిన మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి ఐటీడీఏ పీవో రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ సౌరవ్ శర్మ, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబుతో కలిసి మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో పాల్గొని సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు,రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, రేషన్ ద్వారా సన్న బియ్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 కాస్మోటిక్ ఛార్జీలు అందిస్తుందని తెలిపారు. గత పాలకుల హాయంలో నిర్లక్ష్యానికి గురైన మహిళా సంఘాలను వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం మహిళల పేరు మీద గ్యాస్ సిలిండర్, ఇంటి పట్టా ఇచ్చి మహిళలను గౌరవిస్తుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గత పాలకుల మాయమాటలు నమ్మి రెండుసార్లు అవకాశం ఇచ్చామని కానీ గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నారని ,ధనిక రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారన్నారు. వారు చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే నేడు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఇది ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పటానికి చాలా గర్వంగా ఉందన్నారు. మీరంతా ఆశీర్వదిస్తే వచ్చిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. మన ప్రభుత్వం వచ్చినా 18 నెలలలో 865 కోట్లు పావలా వడ్డీ కింద మీ ఖాతాలో జమ చేసింది అన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గానికి 3కోట్ల 23 లక్షల చెక్కును అందిస్తున్నామన్నారు. మహిళా సంఘాలతో పెట్రోల్ బంకులు, బస్సు కొనుగోలు చేసి వాటికి నగదు ఇచ్చే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు మాయమాటలు చెప్పి పోవటం కాదు ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వంలో పేదవాడికి ఒక్క తెల్ల రేషన్ కార్డు కూడా అందించలేదని ఆ ప్రభుత్వం బెల్ట్ షాపులకి తెర తీస్తే, తమ ప్రభుత్వం రేషన్ కార్డులు అందించి ప్రతి పేదవానికి సన్న బియ్యం అందిస్తుందన్నారు. ప్రజలు ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ఏ ఎన్నిక వచ్చిన తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# సంగెం గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో కేశం పెట్ మండలం సంగెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.. అనంతరం గ్రామస్తులు పెద్దఎత్తున వీర్ల పల్లి శంకర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యదయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరశం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, సీనియర్ జర్నలిస్టు రాఘవేందర్ గౌడ్, కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, నేతలు రఘునాయక్ ఇబ్రహీం,వినయ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి అనుసుయా, సురేష్ రెడ్డి, పల్లె ఆనంద్ కుమార్, గిరి, మధు యదయ్య, భాస్కర్ గౌడ్, కరుణాకర్ రెడ్డి,, తదితరులు పాల్గొన్నారు.



# మీడియాపై దాడులను ప్రభుత్వం అరికట్టాలి

- సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎన్ రాజు
- జర్నలిస్ట్ కేపీని పరామర్శించిన సిపిఎం నేతలు



మీడియాపై దాడులు దౌర్జన్యాలను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నియోజకవర్గంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎన్ రాజు హెచ్చరించారు. సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కేపీ)నీ సిపిఎం పార్టీ నాయకులుసిపిఎం ఫరూక్ నగర్ మండల కన్వీనర్ ఈశ్వర్ నాయక్, సిపిఎం నాయకులు రాజు, సిపిఎం కేశంపేట మండల నాయకులు బేరీ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్ మాదిగ తదితరులు జర్నలిస్ట్ కేపీని ఆయన స్వగృహంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఘటన సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టులను బెదిరించడం దొంగచటుగా దాడులు చేసేందుకు తెగబడడం పిరికిపంద చర్యని పేర్కొన్నారు. మీడియా అంటే గిట్టని వారు కేపీ రాసే వార్తలను చూసి తట్టుకోలేక ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారని వ్యక్తిగత కక్షలు పెంచుకొని దొంగచాటుగా దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజలు అందరిని కనిపెడతారని దీనికి కారకులు ఎవరో వాళ్లే ముసుగు తీసే రోజు వస్తుందని రాజు పేర్కొన్నారు. మీడియాపై జరుగుతున్న దాడులు రాష్ట్ర వ్యాప్తంగా భయానక వాతావరణ సూచిస్తున్నాయని దీనివల్ల ప్రభుత్వంపై కూడా నమ్మకం పోతుందని అన్నారు. ఇలాంటి సంఘటనల సమయంలో పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లుతుందని నాలుగో స్తంభం ప్రమాదంలో పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

- షాద్ నగర్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు ఉమాదేవి
- రాంనగర్ కాలనీలో బోనాల జాతర



బోనాల ఉత్సవాల సందర్భంగా షాద్ నగర్ నియోజక వర్గం ప్రజలకు షాద్ నగర్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు ఉమాదేవి శుభాకాంక్షలు తెలిపారు. షాద్ నగర్ పట్టణంలో ఆషాడ మాసం బోనాల ఉత్సవాలతో తెలంగాణలో పండుగ వాతావరణం మొదలవుతుందని అన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాక్షించారు. చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం సమర్పించడంతో తెలంగాణలో బోనాల సందడి నెలకొంటుందని ఉమాదేవి తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆమె కోరుకున్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా అమ్మవారి దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు.

# మీడియాపై దాడులు సమచితం కాదు

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
- షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీని కలుసుకున్న ఎమ్మెల్సీ





మీడియాపై దాడులు బెదిరింపులు వ్యక్తిగత కక్షలు రాజకీయాలలో శోభాయమానం చేకూర్చవనీ మీడియా లేకపోతే సమాజంలో వాస్తవ పరిస్థితి తెలిసే అవకాశం నీతో మాత్రం లేదని అలాంటి మీడియాపై దాడులను తాను ఎట్టి పరిస్థితులలో క్షమించనని పాలమూరు ఎమ్మెల్సీ, షాద్ నగర్ బిఆర్ఎస్ నేత నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీలో సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా కేపీ స్వగృహంలో ఆయన ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఇటీవల కెపి వాహనాన్ని కృత తెలియని వ్యక్తులు దోషం చేసిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. సమాజంలో ఇలాంటివి మంచి సంస్కృతి కాదని అన్నారు. సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల పట్ల ఇలాంటి భయానక వాతావరణ సృష్టించడం, అంతర్గతంగా బెదిరింపులకు దిగడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. పోలీసులు ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మీడియా జోలికి వస్తే భవిష్యత్తులో ఎలా ఉంటుందో పోలీసులు కఠిన చట్టాల ద్వారా నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు. సభలు సమావేశాలు పెట్టి నాయకులు మీడియా గురించి గొప్ప విషయాలు చెప్పే బదులు ఇలాంటి ఆపత్కాల పరిస్థితుల్లో జర్నలిస్టులకు స్వయంగా ప్రత్యక్షంగా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు రాజకీయ నాయకులు అండగా నిలబడే సమయం ఆసన్నమైందని ఇలాంటి భౌతిక దాడులు ఎవరు హర్షించరని నవీన్ రెడ్డి స్పష్టం చేశారు. సందర్భంగా నవీన్ రెడ్డి వెంట మాజీ ఎంపిటిసి మాధవి రవీందర్, గణేష్ రెడ్డి, అదేవిధంగా నందిగామ జర్నలిస్టులు యాదయ్య, సందీప్, తదితరులు ఉన్నారు. మీడియాకు అండగా నిలబడని నాయకులు, మేధావులు, తదితర వర్గాల గురించి సమాజంలో ప్రజలు అనుమానిస్తారని పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి
- కనీస వేతనాలు 26,000 అమలు చేయాలి
- సీఐటీయూ యూనియన్ డిమాండ్
- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ మైపాల్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 16 తెలుగు వెలుగు** :గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, నేడు నవాబ్పేట్ మండల కార్యాలయం ముందు ధర్నా చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలి.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలి. అందరికీ ప్రమద భీమా20లక్షలు కల్పించాలి. ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలి. అందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. అనేక గ్రామాల్లో 9500నుండి 5000 వేలు వరకు జీతాలు ఇస్తున్నారు. తక్కువ వేతనాలు ఇస్తా ఉన్నారు. కార్మికుల కడుపు కొడుతూ తక్కువ వేతనాలు ఇస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కోరుతున్నాము. ప్రతి సంవత్సరం మూడు జతల యూనిఫామ్, బూట్లు, చెప్పులు, అబ్బులు నూనె లు ఇవ్వాలి. గుర్తింపు కార్డులు ఇవ్వాలి. 8గంటల పనివిధానం అమలు చెయ్యాలి లేనిచో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుమారు అంజయ్య లక్ష్మారెడ్డి మల్లేశం దుర్గయ్య నర్సింలు మంజుల రాములు నాగేందర్ గోపాల్ రాజకుమార్ శ్రీనివాస్ శివకుమార్ మంజుల గోపాల్ నర్సింలు జంగయ్య రాములు నర్సింలు శివరాజు తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడులు సిగ్గో సిగ్గు..!

- బిసి సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీనివాస్ యాదవ్
- జర్నలిస్ట్ కేపీని పరామర్శించిన "బిసిసేన"





మీడియాపై దాడులు దౌర్జన్యాలు అరాచకాలు ఇంకెన్నాళ్లనీ, మీడియాపై దాడులు సిగ్గో సిగ్గు అని బిసి సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కేపీ)నీ షాద్ నగర్ నియోజకవర్గం బిసి సేన నేతలు కలుసుకున్నారు. రైతు కలలోని కెపి స్వగృహంలో బిసి సేన అసెంబ్లీ ఇంచార్జ్ కత్తి చంద్రశేఖరప్ప, ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జలజ, షాద్ నగర్ పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గౌడ్, చౌదరి గూడ మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్, పట్టణ సీనియర్ నేత జమాల్పూర్ చందు లాల్, అసెంబ్లీ కోశాధికారి గడ్డమీద రమేష్ ముదిరాజ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు బాలరాజ్, శ్రీకాంత్, భూషణ్ నరేష్, ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి, అమృతం దామోదర్ తదితరులు కేపీని కలుసుకొని సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. చట్టాలు ఎంత కఠిన తరంగా ఉన్న కొంతమంది మీడియాపై కక్ష సాధి పూజలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల జర్నలిస్టుల స్వేచ్ఛపై దాడులపై రౌండ్ టేబుల్ సమావేశం సందర్భంగా ఎందరో ప్రముఖులు ప్రజాపతినిధులు ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారని గుర్తు చేశారు. వాస్తవాలు రాసే జర్నలిస్టులను టార్గెట్ చేసుకొని ఏదోరకంగా బెదిరింపులకు దిగాలనే ఆలోచన సరికాదని ఇలాంటివి సభ్యసమాజంలో సిగ్గుచేటు అని అన్నారు. సమాజంలో పేరు ప్రఖ్యాతులు గల జర్నలిస్టులకు అదేవిధంగా మీడియా సభ్యులకు అందరికీ పోలీసు శాఖ రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సంఘటనలో ఎమ్మెల్యే శంకర్ కూడా స్వయంగా స్పందించి నిందితులు ఎవరైనా వారికి శిక్షపడేలా అధికారులను ఆదేశించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో జర్నలిస్టులపై దాడులు అక్రమ కేసులు లేకుండా చేస్తేనే ప్రయోజనమని వారు సూచించారు.

# మీడియాపై దౌర్జన్యాలు సహించం

- ముదిరాజ్ సంఘం నేతలు అంచే రాములు, మంగమధు
- జర్నలిస్టులకు అండగా బీసీ సేన
- సుధాకర్, మేకల వెంకటేష్ ల మద్దతు



షాద్ నగర్ లో మీడియాపై దౌర్జన్యాలు సహించబోమని ముదిరాజ్ సంఘం సీనియర్ నేతలు అంచే రాములు, మంగమదులు హెచ్చరించారు. అదేవిధంగా ఇలాంటి దారుణాలను కచ్చితంగా బిసి సేన ఎండగట్టుతోందని బిసి సేన నాయకులు సుధాకర్, మేకల వెంకటేష్ లు ప్రకటించారు. బుధవారం సీనియర్ జర్నలిస్ట్ కేపీని రైతు కాలనీలో ఆయన స్వగృహంలో కలుసుకున్నారు. జర్నలిస్టు వాహన ధ్వంసం సంఘటనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజం ఎక్కడికి పోతుందని ప్రశ్నించారు. సమాచార రంగంలో ఎంతో సేవలు అందిస్తూ నిరంతరం ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారాన్ని అందజేస్తున్న మీడియా ప్రతినిధులను లక్ష్యంగా చేసుకొని ఇలాంటి బెదిరింపు చర్యలకు దిగడం సహించరాని నేరమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పోలీసులు వెంటనే దోషులను పట్టుకుని చట్టపరంగా శిక్షించాలని లేకపోతే ముదిరాజ్ సంఘం అదేవిధంగా బిసి సేన ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# సమాజాన్ని నిలబెట్టే మీడియాను టార్గెట్ చేస్తారా..

**- దుండగుల తీరుపై మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్**

సమాజాన్ని నిలబెట్టే మీడియాపై దాడులు చేయడం సరైన విధానం కాదని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ అన్నారు. జర్నలిస్ట్ కేపీ వాహనంపై దాడి జరిగిన నేపథ్యంలో బుధవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాలు బయట పెడితే దాడులు చేయడం సరైన సంస్కృతి కాదని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల అశోక్, ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బాలు, రాము తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. **పోలీసులను విచారణ..** జర్నలిస్ట్ కేపి వాహనాన్ని విధ్వంసం చేసిన కేసులో బుధవారం పోలీసులు విచారణ నిర్వహించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. సీసీ కెమెరాలు కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో నిందితులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# శ్రద్ధగా చదవండి.. భవితవ్యాన్ని గెలవండి: ప్రొఫెసర్ డాక్టర్ శోభ రాణి

- మూన్ రే ఫార్మసిటికల్ కళాశాలలో జాతీయ సదస్సు
- విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపారులను అలరించాయి

విద్యార్థులు శ్రద్ధగా చదివి భవితవ్యాన్ని గెలవాలని జెఎన్టియూ ప్రొఫెసర్ డాక్టర్ శోభారాణి అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం రాయికల్ గ్రామ పరిధిలోని మూన్ రే ఫార్మసిటికల్ కళాశాలలో జాతీయ సదస్సు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జెఎన్టియూ ప్రొఫెసర్ డాక్టర్ శోభారాణి మాట్లాడుతూ... కళాశాల నిర్వాహకులు ఉపకార వేతనాలు సమయానకూలంగా రాకపోయినా విద్యార్థుల చదువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని సదుపాయాలు కల్పించాలని, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఇతర అత్యాధునిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి తాము ఎన్నుకున్న రంగంలో ఘనవిజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక ప్రాంతం కాబట్టి ఇక్కడ ఉద్యోగాలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, విద్యార్థులు మంచి ఫలితాలతో అనుకున్న లక్ష్యాన్ని అందుకోవాలని సూచించారు. అదేవిధంగా కళాశాల చైర్మన్ పర్వత రెడ్డి మాట్లాడుతూ... 2007లో 60 మంది విద్యార్థులతో ఈ కళాశాల ప్రారంభమై అంచలంచలుగా ఎదిగిందని పేర్కొన్నారు. విద్యను అందించే విషయంలో కానీ, సదుపాయాల విషయంలో కానీ రాష్ట్రంలోని టాప్ టెన్ లో తమ కళాశాల ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే కళాశాలలో ఆర్ఎన్ పీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. షాద్ నగర్ ప్రాంతంలో 200 నుంచి 300 వరకు పరిశ్రమలు ఉన్నాయని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులకు ఈ ప్రాంతంలోనే ఉద్యోగాలు దొరికే అవకాశం ఉందని అన్నారు. ఇక్కడ ప్రతి ఫార్మా పరిశ్రమలో 20 నుంచి 30 మంది తమ వద్ద చదివిన విద్యార్థులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ... క్రమశిక్షణతో విద్యార్థులను ముందుకు నడపడమే కాకుండా వివిధ కార్యక్రమాల ద్వారా వారిలో నైపుణ్యాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అంతకముందు కళాశాలలో ఏర్పాటుచేసిన సంస్కృతిక కార్యక్రమాలతో చూపారులను విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సాయి కృష్ణ, అధ్యాపక బృందం విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మీడియాపై అరాచకాలు ఇంకెన్నాళ్లు..?

**● రంగారెడ్డి జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు ● జర్నలిస్ట్ కేపీని కలుసుకున్న జిల్లా నాయకులు, స్థానిక జర్నలిస్టులు ● కారు దాడి ఘటనపై తీవ్ర ఆందోళన ● షాద్ నగర్ సిఐతో మాట్లాడిన జిల్లా జర్నలిస్టులు ● అరాచక శక్తులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్**





షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాషా కేపీ వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటనలో రంగారెడ్డి జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీలో జర్నలిస్ట్ కేపీ స్వగృహానికి రంగారెడ్డి జిల్లా పిడబ్ల్యూజేఎఫ్ నాయకులు వార్త జిల్లా బ్యూరో రఘుపతి, సూర్య జిల్లా బ్యూరో గణేష్, నవతెలంగాణ బ్యూరో సైదులు హైదరాబాద్ స్థానిక జర్నలిస్టులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులపై రోజురోజుకు అధికమవుతున్న దాడులు దౌర్జన్యాలు నశించాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ విజయ్ కుమార్ తో ఫోన్లో మాట్లాడారు. ఇలాంటి ఆకృత్యాలకు చెక్ పెట్టాలని, ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఫోనులో కోరారు. సీఐ త్వరలోనే నిందితులను పట్టుకుంటామని చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకులు రఘుపతి, గణేష్, సైదులు మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్ట్ కే.పి వాహనాన్ని దృశ్యం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమాజంలో కలం ద్వారా తన గళాన్ని వినిపిస్తూ సమాచార రంగంలో నాణ్యమైన ఎన్నో సేవలు అందిస్తున్న కేపీ పట్ల దుండగులు ఇలాంటి చర్యలకు పాల్పడడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఈ సంఘటనను జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలతో చర్చించి యూనియన్ పరంగా కూడా బాధిత జర్నలిస్టు కేపీకి మద్దతు తెలియజేస్తామని తెలిపారు. జర్నలిస్టులపై ఇలాంటి అర్చకాలు ఇంకెన్నాళ్లని దోషులైన వారు ఎంత పెద్ద స్థాయిలో ఉన్న వెంటనే శిక్షించాలని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ జిల్లా నాయకుల రాకతో స్థానిక జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఫెడరేషన్ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, నరేష్, రాకేష్ సాయినాథ్ రెడ్డి, బైరమోని మహేష్, బూర్గుల రమేష్, కృష్ణ, జగన్, భాస్కర్, రవి తేజ, నరేందర్ తదితరులు ఉన్నారు. **నిధితులపై చర్యలు తీసుకోవాలి: సీనియర్ నేతలు నాగిళ్ళ గోపాల్ గుప్తా,** పటోళ్ల వెంకటేశ్వర రెడ్డి జర్నలిస్ట్ కేపీ వాహనంపై దాడి చేసిన నిందితులను పోలీసులు వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని పట్టణ సీనియర్ నాయకులు నాగిళ్ళ గోపాల్ గుప్తా, పటోళ్ల వెంకటేశ్వర రెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం జర్నలిస్ట్ కేపీని వారు కలుసుకొని మద్దతు తెలియజేశారు. సభ్య సమాజంలో తలదించుకునేలాంటి సంఘటనలు సరికావనీ ఇలాంటి ఘటనలపై పోలీసులు వెంటనే విచారణ జరిపి చటారీత్యా చర్య తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# ఘనంగా చెంది తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు

**● షాద్ నగర్ కాంగ్రెస్ నేత తిరుపతిరెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ**

**● జర్నలిస్టులు, పార్టీ నేతలు, స్నేహితులు తదుళ్ళ మిత్రబృందం హాజరు**





షాద్ నగర్ పట్టణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత చెంది తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బుధవారం పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో గల ఆయన స్వగృహంలో జరిగిన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీడియా ప్రతినిధులు మిత్ర బృందం తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ తోపాటు కులమలలు శాలువాలతో చింది తిరుపతిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పలువురు ఆకాంక్షించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబాయ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మంగులాల నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముబారక్ అలీఖాన్, మంగ మధు, నీరటి వాసు, ప్రవీణ్, సయ్యద్ ఖదీర్, మనిష్, లింగారెడ్డి గూడా అశోక్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. **జర్నలిస్టుల శుభాకాంక్షలు**షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిత్రుడు స్నేహశీలి చెంది తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలకు సీనియర్ జర్నలిస్టులు పలువురు హాజరయ్యారు. సీనియర్ జర్నలిస్ట్ కేపీ, సాయినాథ్ రెడ్డి, రాకేష్, బైరమోని మహేష్, బూర్గుల రమేష్, కృష్ణ, జగన్, ప్రవీణ్ యాదవ్, భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


# పటేల్ రోడ్ మెయిన్ రోడ్డుకు మహర్దశ

**● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో 9మీటర్ల వెడల్పు సీసీ రోడ్డు**

**● పనులను పరిరక్షించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే చెన్నయ్య**

**● ఎమ్మెల్యే నిర్ణయం పై మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం హర్షం**

షాద్ నగర్ పట్టణంలోని పటేల్ రోడ్డు ప్రముఖ రహదారి మెయిన్ రోడ్డు ను 9 మీటర్ల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మించడానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్ణయం తీసుకున్నారు. మొదట నాలుగున్నర మీటర్ల రోడ్డును అధికారులు మంజూరు చేయగా ఒక కోటి రూపాయలు నిధులతో దీనిని నిర్మించేందుకు ముందుకు వచ్చారు అయితే.. మారుతున్న పరిణామాలు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య, మజ్ మున్సిపల్ చైర్మన్ విశ్వం తదితరులు కలిసి సమస్యను వివరించారు దీంతో ఎమ్మెల్యే శంకర్ దీని పరిశీలించి తొమ్మిది మీటర్ల వెడల్పుతో రోడ్డు వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు దీనికి సంబంధించి అదనపు నిధులను కూడా మంజూరు చేసేందుకు అంగీకరించారు. షాద్ నగర్ పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య ఆధ్వర్యంలో పటేల్ రోడ్ ప్రధాన రోడ్డు విస్తరణ పనులను స్వయంగా బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం అప్ప, పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకులు మన్నే రవి, యువ నాయకులు నీరటి వాసు, రాజమోని జగదీశ్వర్, రాజమోని నర్సింగ్ రాజ్, సుంకర సత్యనారాయణ, రాజమోని యాదగిరి, మన్నే పార్థు, అఫ్జల్ బాయ్, మార్కెట్ ఖలీమ్, దేవగిరి గణేష్, మున్సిపల్ అధికారులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చెంది తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ సీనియర్ నాయకుడు 16 వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ చెంది తిరుపతి రెడ్డి జన్మదినంసందర్భంగా షాద్నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు,ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యదయ్య యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్ నేతలు రఘు నాయక్, శ్రీను నాయక్,హరినాడ్ రెడ్డి, గూడవీరశం,జగదీశ్వర్ అప్ప,బాలరాజు గౌడ్,,ముబారక్ అలీ ఖాన్, ఖదీర్,గంగ మోని సత్తయ్య బ్యాటరీ కృష్ణా రెడ్డి, కొప్పునూరి ప్రవీణ్ ,జయ ప్రకాష్ రవితేజ, దిలీప్ అశోక్ జ్ తదితరులు ఉన్నారు..

# ఆర్థిక సహాయం అందించిన తాజా మాజీ సర్పంచ్ వెల్లంకి ఎడ్ల మహేందర్ రెడ్డి

**రామన్నపేట జులై 16:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో కత్తుల బాలమణి (45) అనారోగ్యంతో మరణించడం జరిగింది. కావున బాలమణి దహన సంస్కారాల కోసం వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి 5000/- రూ నగదు వారి తండ్రిగారైన ఎడ్ల సుదర్శన్ రెడ్డి ద్వారా బి ఆర్ యస్ /పార్టీ మాజీ అధ్యక్షులు ఎడ్ల నరేందర్ రెడ్డి 5000/- మృతురాలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్న వెంకటేశం గ్రామ కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, ఎడ్ల రామచంద్ర రెడ్డి, వరికుప్పల భాస్కర్ సండ్ల లింగయ్య తలరీ నర్సింహా, సండ్ల నర్సింహా మరియు ,ఎడ్ల శ్రీధర్ రెడ్డి, రమేష్ సింగ్, దీక్షిత్ రెడ్డి ప్రజలు పాల్గొన్నారు

# అక్రమ కలప వ్యాపారులను వదిలిపెట్టి.. జర్నలిస్టులపై అక్రమ కేసులు

**● ప్రకృతి సంపద నాశనం చేస్తున్న వారికి పలువురు రాజకీయ నాయకుల అండదండలు**

**● ఇదేమని ప్రశ్నించిన జర్నలిస్టులపై అక్రమ కేసులు**

**● నిజా నిజాలు తెలుసుకోకుండా కేసులు చేస్తున్న పోలీసులు ● రాజకీయ నాయకుల వత్తిళ్లకు పోలీసులు జీ హుజూర్.? ● జర్నలిస్టులను బెదిరించిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ● తప్పుడు ప్రచారాలపై న్యాయ పరంగా చర్యలు తప్పవు**



కొందుర్గు మండలం శ్రీరంగాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లను నరికి అక్రమంగా కలప తరలిస్తున్న ఘటనలో సమాచారం అందించిన మీడియాపైనే కేసులు నమోదు చేసిన కొందుర్గు పోలీసుల తీరు విమర్శలను ఎదుర్కొంటుంది. లారీని అడ్డుకొని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి అప్పగించినందుకు జర్నలిస్టులపై కక్షపూరితంగా ఓ అక్రమ కలప వ్యాపారి పోలీసులతో కుమ్మక్కై రాజకీయ నాయకులు అండదండలతో కేసులు పెట్టిన తీరు వివాదాస్పదమైంది. ప్రకృతి సంపదను నాశనం చేసే అక్రమ కలప వ్యాపారులను వదిలిపెట్టి ప్రశ్నించిన జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడం బాధాకరం.. ఎలాంటి ఆధారాలు లేకపోయినా అడ్డగించిన జర్నలిస్టులపై తప్పుడు వార్తలు రాసి పలు పత్రికల్లో ప్రచారం చేసిన సదరు జర్నలిస్టులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొందుర్గు పోలీసులను కోరడం జరుగుతుందని అలాగే అక్రమ కలప వ్యాపారులు బెదిరింపులకు గురిచేసి తప్పుడు కేసులు బనాయించినందుకు వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సదరు పోలీసు శాఖను కోరడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను బెదిరించిన వారిపై కూడా పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. ప్రశ్నించిన ప్రతి జర్నలిస్టులపై తప్పుడు రాతలు రాస్తూ తప్పుడు కేసులు బనాయిస్తున్న వ్యక్తులను శిక్షించాలని కోరడం జరిగింది. సమాజంలో జరిగే అన్యాయాలను ఎత్తి చూపిస్తూ వాస్తవాలను రాస్తూ ఎవరికి తలవంచకుండా వ్యవహరించిన జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని సమాజంలో జరిగే అవినీతి అక్రమాలను ప్రశ్నించినందుకు జర్నలిస్టులపై వరుస దాడులు చేస్తూ అక్రమ కేసులు బనాయించడం చూస్తుంటే మీడియాకు స్వేచ్ఛ ఎక్కడ ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సదరు పోలీసులు వత్తాసు పలకడం మరియు నిజానిజాలు తెలుసుకోకుండా ఎలాంటి సమాచారం సేకరణ చేయకుండా ఎవరో ఏదో చెప్పారని రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ కలప వ్యాపారులు ఎలాంటి అఘాయిత్యాలకైనా పాల్పడడానికి వెనుకంజ వేయడం లేదని తెలుస్తోంది. ఇలాంటి వారిని వదిలి పెట్టి జర్నలిస్టుపై తప్పుడు కేసులు బనాయించడం శోచనీయం. పోలీసులు రాజకీయ నాయకుల వత్తిళ్లకు లోనవుతున్నట్లు తేటతెల్లమవుతుంది. ఈ మొత్తం వ్యవహారాలు కొన్ని కీలక ఆడియోలు ఇప్పుడు పలువురి చేతికి ఎంజాయ్ ఇవి వెలుగు చూస్తే అటు పోలీసుల పరువు ఇటు అక్రమ వ్యాపారులు బండారం బయటపడే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇప్పటికైనా నిజా నిజాలు తెలుసుకొని వ్యవహరించాలని జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని జర్నలిస్టు సంఘాల నాయకులు కోరుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ధన్యవాదాలు

**- బిఆర్ మండల ప్రధాన కార్యదర్శి బి మాదారపు శ్రీనివాస్**

**నర్సంపేట ,జూలై 16:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఇటీవలే ప్రకటించిన మండల కార్యవర్గంలో తనపై నమ్మకం వుంచి పార్టీ యొక్క ముఖ్య పధవి అయిన మండల ప్రధాన కార్యదర్శిగా మాదారపు శ్రీనివాసు ను ఎంపిక చేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ ఎన్నికకు సహకరించిన మండల అద్యక్షులు బాల్నే.వెంకన్న కి మండల బాధ్యులకి,లింగగిరి గ్రామపార్టీ బి ఆర్ ఎస్ నాయకులకు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతే కాకుండా పార్టీ ఏ బాద్యత అప్పజెప్పిన పార్టీ ఎధుగుధలకు అహర్నిశలు శ్రమిస్తానని పార్టీ నాయకుడి మాటే వేదంగా పాటిస్తానని ప్రతి బి.ఆర్.ఎస్ కార్యకర్తనీ కుటుంబ సభ్యుడినిగా భావించి అందరితో కలిసి ముందుకు సాగుతానని ఈ సందర్భంగా తెలియజేశారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధిని గుర్తించాలి



**ప్రొద్దుటూరు జులై 16:–** కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధిని గుర్తించాలని ఒకటో వార్డు టిడిపి ఇంచార్జ్ యనమల రామసుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం నియోజకవర్గం శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆదేశాల మేరకు 1 వార్డు సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ఆయన ప్రజల అభిప్రాయాలను సేకరించి మై టీడీపీ యాప్ లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో దాదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, దాదిరెడ్డి రవీంద్రా రెడ్డి, పొడావుల కిరణ్, పొడావుల వెంకటేష్, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెగా రక్తదానం శిబిరానికి విశేష స్పందన



**ప్రొద్దుటూరు జులై 16:–** బుధవారం ప్రొద్దు టూరు స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శివాలయం సెంటర్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయ్యింది. ఈ రక్త దాన శిభిరం జిల్లా ప్రవత్వ ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించారు ఈ రక్తదాన శిబిరం నందు ఉద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని ప్రవత్వ ఆసుపత్రికి 52 యూనిట్లు అందచేశారు. ఈ రక్త దాన శిబిరం నందు మున్సిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి, మాజీ ఎం.పి.పి మల్లెల రాజారాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష, సీమాంధ్ర బి.సి సంక్షేమ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు మాట్లాడుతూ పట్టణంలోని స్వచ్ఛంద సేవా సంస్థలు ఐకమత్యంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం చాలా సంతోషం అని తెలిపారు. గత 3నెలల నుండి వేసవి కావడంతో రక్తదాతల నుండి స్పందన తక్కువగా ఉండేదని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వను దృష్టిలో పెట్టుకొని ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చామని తెలిపారు. ఈ క్యాంపు నందు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి మాకు సహకరించిన దాతలకు పాత్రికేయులకు పొద్దుటూరులోని స్వచ్ఛంద సేవా సంస్థలు సంయుక్తంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో అన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. అలాగే ఈ రక్తదాన శిబిరం వద్ద ప్రముఖ ఆసుపత్రులు హెూలీ స్టిక్ మరియు హారిక ఆసుపత్రి వారు రోగులకు ఉచితము గా వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని సాయి కృప ల్యాబ్ వారు రక్త గ్రూప్ నిర్ధారణ కార్యక్రమం చేశారు. ఈ శిబిరంలో పొద్దుటూరు పట్టణంలోని స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి జులై 16:–** గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మంత్రులు పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నా మని అన్నారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ థీమ్ పార్కును డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ,స్థానిక నాయకులతో కలసి పార్క్ అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి,పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామని,అధికారుల సమన్వయంతో,పార్కులు,రోడ్లు,డ్రైనేజీలు,నీటి సరఫరా వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తమ కర్తవ్యమని,ప్రతి ఒక్క పౌరుడు మెరుగైన జీవన ప్రమాణాలను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని,ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు మిరియాల రాఘవరావు,కట్ల శేఖర్ రెడ్డీ,మిరియాల ప్రీతం,శ్రీనివాస్,రాజేశ్వర గౌడ్,ప్రభాకర్,శంకర్, కిషోర్,మోసిన్,రవి,ప్రసాద్,హెల్త్ ఆఫీసర్ రవి,కిరణ్,శ్రీనువాస్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికి యూరియా కొరత లేకుండా అందించాలి



**దేవనకొండ జూలై 16:–** దేవనకొండ మండలంలోని రైతులందరికీ యూరియా కొరత లేకుండా అందించాలని బిజెపి మండల అధ్యక్షుడు బొల్లెద్దుల కిరణ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు జంగం వీరయ్య కోరారు. బుధవారం ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని ఉషారాణి కీ స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో మండలంలో రైతులందరికీ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, మండలంలోని ఫర్టిలైజర్ షాపుల దగ్గరకు రైతులు వెళ్లగా షాపు యజమానులు యూరియా కావాలంటే మరియొక మందు తీసుకుంటేనే యూరియా ఇస్తామని అనడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏవైతే ఫెర్టిలైజర్ షాప్ లు వేరే మందు కొనకుండా యూరియా ఇవ్వమని రైతులను ఇబ్బంది పెడుతున్నాయో అలాంటి ఫర్టిలైజర్ షాపులపై చర్య లు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పల్లె దొడ్డి రాముడు, అలారుదిన్నె ఉసేని తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన: మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి

- లక్కిరెడ్డిపల్లి లో సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం
- ఘన స్వాగతం పలికిన లక్కిరెడ్డిపల్లి మండల తెలుగు తమ్ముళ్లు



**రాయచోటి రూరల్ జులై 16:–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన రాష్ట్రానికి చేకూరుతుందని రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నిచ్చల్ నాగిరెడ్డి మరియు లక్కిరెడ్డిపల్లె మండల ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి మండలం గంగనపల్లి లో తెలుగు తమ్ముళ్లు తో ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన డోర్ టు డోర్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిచ్చల్ నాగిరెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 13,000 రూపాయలు,దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు చొప్పున రాష్ట్రంలో కోట్ల బడ్జెట్ కేటాయించిందని, అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులకు, నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తల సేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10,000 రూపాయలు, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కాబోతుందని,అన్నా క్యాంటీన్లో పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు.ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని ఈ సందర్భంగా నాగిరెడ్డి మరియు మండల ఇంచార్జ్ యనుమల మదన్ మోహన్ తెలియజేశారు. నియోజవర్గంలో ఏలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టి తీసుకువస్తే రాష్ట్ర రవాణా, యువజన ,క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి కి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించు కృషి చేస్తామని తెలియజేశారు. ఇప్పటికే నియోజవర్గాన్ని అభివృద్ధి చేశామని ప్రతిపల్లెకు తాగు నీటితో పాటు, రోడ్డు కనెక్టివిటీ పెంచామని అవసరమైన ప్రాథమిక వణరలు ఏడాది కాలంలోనే అందించడం జరిగిందని నిచ్చల్ నాగిరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు షేక్ ఆరిఫ్,రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకటరమరాజు, గురు స్వామి వెంకటేశ్వర్లు, దండే శ్రీను, జనార్దన్ రెడ్డి, సుధీర్, దేవానంద రెడ్డి,సునీల్, కిరణ్, అదిమూలం రెడ్డి శేఖర్, గంగయ్య, భాస్కర్ రెడ్డి,జె. కే రెడ్డి, మల్లి,డీలర్ అన్వార్, సయ్యద్ మాసూద్, సిద్ధక వెంకటరామరెడ్డి,ముక్తార్ అహ్మద్, మహమ్మద్, రిజ్వాన్, నరేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు పకీరయ్య, వివేకానంద రెడ్డి, హరి కృష్ణ, కావాలి ఆంజనేయులు, బోనాల ధన, గన్మెన్ రాజు, ఆర్కే హేమంత్, శంకర్, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు తెలుగుదేశం దేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు

# మాయమాటలతో మోసం చేస్తున్న కూటమి సర్కారు



**పత్తికొండ, తుగ్గలి జూలై 16:–** మాయమాటలతో అధికారంలోకి వచ్చి కూటమి సర్కారు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా తుగ్గలి మండలం వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా నాయకులు కార్యకర్తలతో కలసి మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కూటమి ప్రభుత్వ అరాచకాలు మోసాలను ప్రజలకు వివరిద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను నిలువునా మోసం చేశారని విమర్శించారు.వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తుండటంపై మండిపడ్డారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో జగనన్న ప్రభుత్వం మే నెల చివరి నాటికి భూమి ఉన్న ప్రతి రైతుకు వారి ఖాతాల్లో రైతు భరోసా పథకం కింద నిధులు జమ చేశారని గుర్తు చేశారు. అయితే.నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఇంతవరకు పంటల భీమా ఉచిత ఇన్సూరెన్స్ లేదని, కూటమి ప్రభుత్వం ఏటా రూ.20 వేలు అన్నదాత సుఖీభవ పథకం కింద అందజేస్తామనిచెప్పినప్పటికీ నేటికీ అమలు చేయలేదని, ముఖ్యంగా పథకం అమలుపై పాలకుల్లో స్పష్టత కొరవడిందన్నారు. దీంతో పంటల సాగుకు అన్నదాతలు అందిన చోటల్లా అప్పులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక..మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకు రూ.1500 చొప్పున అందజే స్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జగనన్న అందజేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.కూటమి ప్రభుత్వ మోసాలను తెలియజేయాలని సూచించారు. విస్తృత సమావేశంలో వైఎస్ఆర్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రెడ్డి, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎర్రగుడి రామచంద్రారెడ్డి, ఎస్టీ విభాగం జోనల్ అధ్యక్షులు నారాయణ నాయక్, వైఎస్ఆర్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నగేష్, వాలంటరీ సంఘం జిల్లా అధ్యక్షులు శభాష్ పురం హనుమంతు,మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, జడ్పీటీసీ పులికొండ నాయక్ మరియు తుగ్గలి నాయకులు నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల జిల్లా నాయకులు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన బద్వేలు ఆర్యవైశ్యులు



**బద్వేలు, జులై 16 :–** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సహకారంతో అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కు స్థలం కేటాయించడం పట్ల బద్వేల్ పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో బుధవారం పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షులు కే,వి సుబ్బారావు, సీనియర్ న్యాయవాది పి,వి,ఎన్ ప్రసాద్ తో పాటు పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ ఆర్యవైశ్యులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనముకు 6, ఎకరాల 80 సెంట్లు స్థలం కేటాయించి అందుకు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డుందే రాకేష్ కు అందజేయడం సంతోషకరమన్నారు, స్మృతి వనం పెట్టే ప్రాంతం ఒక పర్యాటక ప్రాంతంగా బాసుల్లడానికి కూడా ప్రభుత్వం చేసిన ఇంతటి మహాత్మారాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు, అలాగే పొట్టి శ్రీరాములు ట్రస్ట్ కు స్థలం కేటాయించి 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని స్మృతి వనం ఏర్పాటు చేయడం పట్ల ఆర్యవైశ్యులు అందరు కూడా కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మరియు కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,పలువురు వ్యాపారస్తులు, ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు కార్యక్రమంలో తుమ్మలపెంట సురేష్ బాబు, తులసి వెంకట శివ నారా యణ, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, మునగా చలమ య్య, దర్శి వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, సగల సురేష్ బాబు, వైభవ్ ప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం) సముద్రాల పుల్లయ్య, మెంటా వెంకట నాగేంద్ర, శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య, మదళ్లపల్లె శేఖర్, ప్రభాకర్ చిన్ని సురేష్ బాబు పత్తి రాజా గారి శ్రీనివాసులు దస్తవేముల నాగ మహేష్ గురుమూర్తి తో పాటు పలువురు పాల్గొన్నారు

# ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ 67వ రోజు ప్రజాదర్బార్

**● మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించిన ప్రజలు**

**● ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా**



**తాడేపల్లి జూలై 16:-** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో ఉదయం 67వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను తమ కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసిన మంత్రి వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు. **రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు**వ్యాపారంలో వాటా అంటూ ద్వారంపూడి అనుచరుడు మోసం చేశాడువ్యాపారంలో వాటా ఇస్తానంటూ కాకినాడకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరుడు కె.రాజభాస్కర రెడ్డి రూ.1.77 కోట్ల మేర మోసం చేశాడని, విచారించి తగిన న్యాయం చేయాలని బాపట్లకు చెందిన దొప్పలపూడి విష్ణు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వైసీపీ హయాంలో తనపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు చంపుతామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్త చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో గత 19 ఏళు గా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 2,400 మందికి హెచ్ఆర్ పాలసీ లేదా మినిమమ్ టైమ్ స్కేలు ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కార్పోరేషన్ లో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల నియామకానికి సంబంధించి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.గత వైసీపీ ప్రభుత్వంలో తొలగించిన వితంతు పెన్షన్ ను పునరుద్ధరించాలని మంగళగిరి నియోజకవర్గం గుండిమెడ గ్రామానికి చెందిన పులపా మంగమ్మ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లిలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 2016లో ప్రభుత్వం భూములు సేకరించిందని, అయితే కొంతమంది రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని గ్రామానికి చెందిన డి.వెంకట్రావు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమాల కారణంగా పరిహారం అందక తాము తీవ్రంగా నష్టపోయామని, విచారించి తమకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. తమ నాలుగేళ్ల కుమారుడి గుండె శస్త్రచికిత్సకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య సాయం అందించాలని కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం పెదపులిపాక గ్రామానికి చెందిన తిరుమాని విమల్ రాజు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. రోజు కూలీగా జీవనం సాగించే తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని, ప్రభుత్వం తరపున సాయం అందించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.తిరుపతి నుంచి తిరుమలకు పూలు తీసుకుని వెళ్లేందుకు టోల్ గేట్ పర్మిషన్ ఇవ్వాలని శ్రీ బాలాజీ ఫ్లవర్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గత 30 ఏళ్లుగా పూల వ్యాపారం చేస్తున్నామని, 2023 ఏడాది నుంచి తమకు అనుమతులు నిలిపివేశారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.- శ్రీకాకుళం జిల్లాలో మజ్జిగూడెం ఎత్తిపోతల నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు తగిన నిధులు మంజూరు చేయాలని హిరమండలానికి చెందిన గోళ్ల సింహాచలం మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. 2018లో ఎత్తిపోతల నిర్మాణం పనులు ప్రారంభించగా.. వైసీపీ హయాంలో బిల్లులు చెల్లించకపోవడంతో నిలిచిపోయాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.- డీఆర్డీయే, వెలుగు, చంద్రన్న బీమా కాల్ సెంటర్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీవీడబ్ల్యూవీ, వీఎస్ డబ్ల్యూఎస్ విభాగం జీతాలు నిలిపివేసిందని, తమకు పెండింగ్ జీతం చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సోషల్ సెక్యూరిటీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

# మంగళగిరిలో మరో 2వేలమందికి త్వరలో ఇళ్లపట్టాలు!

**● మంగళగిరిలో ఇళ్లులేని పేదలకు టిడ్కోఇళ్లకు ప్రణాళికలు ● మహానాడు రిటైనింగ్ వాల్ తోపాటు పార్కు నిర్మాణం ● త్వరలోనే సమీకృత అండర్ గ్రౌండ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు ● మంగళగిరి నియోజకర్గ అభివృద్ధి పనులపై మంత్రి లోకేష్ సమీక్ష**





**మంగళగిరి జూలై 16:-** మంగళగిరి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మరో 2వేలమంది ఆగస్టునెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... గతంలో 3వేలమందికి సుమారు వెయ్యికోట్ల విలువైన ఇళ్లపట్టాలు అందజేశామని, ఆగస్టులో మరో 2వేలు పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలోని ప్రస్తుత టిడ్కో సముదాయం వద్ద పార్కు అభివృద్ధికి చర్య తీసుకోవాలని సూచించారు. ఎంటిఎంసి పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో సిఎస్ఆర్, ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన 31 కమ్యూనిటీ హాళ్లు, 26పార్కులు, శ్మశానాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. **ఎడ్వంచర్ పార్కుగా ఎకో పార్కు అభివృద్ధి** వరద నివారణకు మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులతో పాటే సమాంతరంగా సుందరమైన పార్కును కూడా అభివృద్ధి చేయండి. మంగళగిరి శివాలయం పక్కన అధునాతన సౌకర్యాలతో నిర్మించిన మోడల్ లైబ్రరీ పనులు తుదిదశకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోనేప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిడమర్రు మోడల్ పునర్మిర్మాణ పనులను సెప్టెంబర్ లోగా పూర్తిచేయండి. మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బృహత్ ప్రణాళిక వేగవంతంగా పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభించండి. మంగళగిరిలో స్మార్ట్ స్ట్రీట్ బజార్, నిడమర్రు రోడ్డులో 350 షాపులతో అధునాతన కూరగాయలు, పూలు, పండ్ల మార్కెట్, పోలకంపాడు వద్ద రూ.2కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోండి. విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుంచి కూడా సందర్శకులు వస్తున్నందున మంగళగిరి ఎకో పార్కును ఎడ్వంచర్ పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో గుంతలు లేని రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్, నూరుశాతం వీధిలైట్లుపై దృష్టిసారించాలని అధికారులకు సూచించారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు, నియోజకవర్గ పరిధిలో చెరువుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ చర్చించారు. ఈ సమావేశంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హలీమ్ బాషా, ఎండోమెంట్స్ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎంటిఎంసి ఎస్ఇ శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

**బొమ్మనహాళ్ జూలై 16:-** మండల కేంద్రంలోని,బుధవారం, మండల పరిషత్ కార్యలయంలో, మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా జరిగింది, మండల ఆధ్యక్షురాలు, పద్మ అధ్యక్షతన జరిగిన,సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో,జరిగిన అభివృద్ధి కార్యకలాపాలను సభ్యులకు చదివి వినిపించారు,గౌరవ వేతనం 21 నెలలు అందలేదని మంగళవారం బాయికట్ చేసిన ఎంపీటీసీ సభ్యులు,బుధవారంకు వాయిద వేసి సమావేశం జరిపించి, 10 నెలల గౌరవ వేతం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాట్లు అదికారులు అన్నారు,కోళగానహళ్లి ఎంపీటీసీ కొత్తూరు తిమ్మప్ప,కరెంట్ బిల్లులు, పెంచి ప్రజలను ఇబ్బందులు, పెడుతున్నారని అన్నారు,ఎంఈఓ మల్లికార్జున తల్లికి వందనం పథకం కింద మండలంలో 10102 మంది తల్లులు ఖాతలో పడిన నగదు వివరాలును సభ్యులకు వివరించారు,గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులుపై ఎంపీడీఓ విజయభాస్కర్ వివరించారు, మిగిలిన శాఖలకు సంబంధించిన ప్రగతిని అధికారులు వివరించారు. ఈ సమావేశంలో,తహసిల్దార్ మునివేలు,డిప్యూటీ ఎంపీడీఓ దాస్,పంచాయతీ రాజ్ జేఈఈ జగదీష్,ఏఓ సాయికుమార్, ఏపిఎం,రామకృష్ణ,విద్యుత్ ఏఈఈ లక్ష్మీరెడ్డి,వివిధ శాఖ అధికారులు, వైస్ ఎంపీపీ లు,వివిధ గ్రామాల, సర్పంచులు,ఎంపీటీసీలు, తదితరలు,పాల్గొన్నారు,







# బాడుగలు లేక టాక్సు కట్టలేక పోతున్నాం

**● ప్రైవేట్ వాహనాల యజమానులు, డ్రైవర్లు చోద్యం చూస్తున్న డీ ఎం,ఆర్ఎం**

**● స్పందించకుంటే కార్యాలయాలను ముట్టడిస్తాం**

**ఉరవకొండ జులై 16:-** ప్రైవేట్ వాహన యజమానులు బాడుగలు లేక, టాక్స్ లు కట్టలేని దౌర్భాగ్యస్థితి నెలకొంది. ఆర్టీసీ డిఎంఆర్ఎంలు స్పందించి స్థానికేతరులైన ప్రైవేట్ వాహన యజమానులపై చర్యలు తీసుకొని నియంత్రించాలని లేనిపక్షంలో తాము డిఎం ఆర్ఎం కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తామని ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఉరవకొండ అనంతపురం మధ్య దాదాపు 30 ఎర్టిగా సివిల్ల వాహనాలు ప్రైవేట్ ఆపరేటర్ నడుపుతున్నారు. వీరి చర్యల కారణంగా స్థానిక యజమానులు జీవనోపాధి కోల్పోవాల్సి ఉన్న పరిస్థితుల్లో ఏర్పడ్డాయి. ఆర్టీసీ అధికారుల దృష్టికి తెచ్చిన ప్రయోజనం లేకపోయింది. స్థానికేతురుల చర్యల కారణంగా, స్థానికుల జీవనోపాధికి ముప్పు వాటిల్లుతోంది. వాహన కంతులు కట్టలేక, బాడుగుల రాక జీవన ప్రమాణం మనవడుకే ప్రశ్నార్థకంగా మారిందని ఓనర్లు డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యకు పులిస్టాప్ పెట్టి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో డిఎం ఆర్ఎం కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తామని బాధితులు పేర్కొన్నారు.




# ఆకస్మికంగా ఎరువుల దుకాణాల తనిఖీ

**బొమ్మనహాల్ జులై 16:-** మండల పరిధిలోని,ఉద్దేహాల్ గ్రామంలో, శ్రీ శారదా దేవి సీడ్స్ అను విత్తన దుకాణాన్ని, వ్యవసాయ శాఖ,అధికారి,కర్నూలు ఏ.డి.ఏ,యన్. సాలురెడ్డి, విజిలెన్స్ డిపార్ట్మెంట్,నుండి,ఎన్,నరేంద్ర భూపతి,మరియు బొమ్మనహాల్ మండల వ్యవసాయ అధికారి, సాయికుమార్,ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది, స్టాక్ రిజిస్టర్లు,మరియు బిల్ బుక్ తో,పాటు విత్తనపు నిల్వలను పరిశీలించడం జరిగినది,విత్తనం కొనుగోలు చేసిన,ప్రతి ఒక్క రైతుకు కచ్చితంగా బిల్లు ఇవ్వాలని తెలియజేశారు,నాణ్యమైన విత్తనాలు ఎమ్మార్పీ ధరకే అమ్మాలని తెలిపారు,ప్రతి ఒక్క విత్తనపు రకానికి,సోర్స్ సర్టిఫికెట్ కచ్చితంగా మెయింటైన్ చేయాలని తెలపడం జరిగినది, నాసిరకం విత్తనాలు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటా మని ఫర్టిలైజర్,షాప్ యజమానులకు, తెలియజేశారు,

# కేంద్ర ఆర్థిక మంత్రితో రాష్ట్ర ముఖ్యమంత్రి బాబు భేటీ



**ఉరవకొండ జులై 16:-** న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థితిగతులపై సమగ్రంగా చర్చించారు. రాష్ట్రానికి ఆర్థిక సహాయం కోసం కేంద్రమంత్రి భేటీ అయినట్లు తెలిసింది. కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి పోయావుల కేశవ్ సమగ్రంగా నివేదించారు.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమస్యలు, ఆర్థిక సహాయం గురించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి తో చర్చించారు.. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామమోహన్ నాయుడు ఉన్నారు

# కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన తుంగభద్ర హెచ్ఎల్సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



**పులివెందుల జులై 16:-** పులివెందుల లోని ప్రతి ఎకరాకు నీళు అందిస్తామని మారెడ్డి జోగి రెడ్డి అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రతి ఎకరాకు డ్రిప్ ఇవ్వడం జరిగిందన్నారు.మీ ప్రభుత్వంలో ఒక్క రైతు కు డ్రిప్ ఇవ్వలేదన్నారు.వైసిపి ప్రభుత్వం లో పంప్ హౌస్ ల మరమ్మత్తుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.చిత్రావతి రిజర్వాయర్ కింద 15 పంప్ హౌస్ లు ఉన్నాయని ఒక్క పంప్ హౌస్ లో కూడా ప్రాబ్లం లేదని కేవలం ఎర్రబెల్లి, భూమయ్యగారి పల్లి పంప్ హౌస్ లో ట్రాన్స్ఫార్మర్లు చెడిపోయాయని అవి కూడా రిపేర్ అవుతాయని రిపేర్ అయిన వెంటనే నీళ్లను వదులుతామని అన్నారు.ఎర్రవల్లి పంప్ హౌస్ కు సంబంధించిన రైతుకు వైసిపి ప్రభుత్వం లో డబ్బులు చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ రైతు కు డబ్బులు వచ్చేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.వైసీపీ ప్రభుత్వంలో బిల్లులు చేసుకున్న పంప్ హౌస్ లకు ట్రాన్స్ఫార్మర్లు సప్లై చేయలేదన్నారు.కూటమి ప్రభుత్వం ట్రాన్స్ఫార్మర్ల నిర్వహణకు కోటి రూపాయలు బడ్జెట్ ను విడుదల చేయడం జరిగిందన్నారు.వైసిపి ప్రభుత్వం లో కేవలం మూడు నెలలు మాత్రమే కెనాల్ లో నీళ్లు ఇచ్చారని, కూటమిలో 11 నెలలుగా నీళ్లు కంటిన్యూ గా ఇస్తున్నామన్నారు.


# చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం !



దొడ్డిదారిన దోపిడీచేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే..కేంద్రం తందానా అంటోంది. కారణం..బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చే స్తున్నారు. మోడీ, అమిత్ షాలు కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదిం పులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించి నవే. అమరావతిలో ఇప్పటికే 35వేల ఎకరాలు సేకరించినా, అది సరిపోదంటూ..మరింత భూమికి బాబు ఎసరు పెట్టారు. మరో 40వేల ఎకరాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. విభజన తరవాత తొలి ఐదేళ్ల కాలంలో అమరావతిని పూర్తి చేయలేదు. పోలవరంను పట్టాలకెక్కించలేదు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయలేదు. ఇప్పటికీ వారు కూడు,గూడు కోసం అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు. పోలవరం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎపిలో కలుపుకున్న ఐదు మండలాల సంగతి మాట్లాడడం లేదు. భద్రాచలం ఇవోపై దాడి చేసినా కిమ్మనడం లేదు. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పులపాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులతో పాటు అటు- ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్కు వేల కోట్లు- ఖర్చు పెడ్తూ 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు. ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు- దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టుల దందాకు తెరలేపు తున్నట్టు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతు అంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పడంపై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లకు వ్యతిరేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసుకుంది. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వర్రావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మీ నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిన ఏపీపై బనకచర్ల ప్రాజెక్టు మరో గుదిబండలా మారబోతోందని, అందుకే ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రజల్ని హెచ్చరిస్తున్నారు. దీనితో అయినా కేంద్రం ఇలాంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

# ముఖం చాటేసిన వర్షాలు

**• నైరుతి కానరాక రైతుల్లో ఆందోళన • వేసిన పంటలు దక్కుతాయా లేదా అన్న భయం**



**వరంగల్,జూలై16:** అనేక జిల్లాల్లో వర్షాలు రైతులను ఊరించి ఉసూరుమనిపించాయి. వానాకాలం సీజన్ ప్రారంభమై 45 రోజులు దాటుతున్నా, సరైన వానలు కురవకపోవడంతో వేసిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మే నెల రెండో వారంలో కురిసిన వర్షాలతో అన్నదాతలు సంతోషపడ్డారు. కొందరు పత్తి విత్తనాలు నాటుకోగా, మరికొందరు వరి నారుమడులు దున్నుకున్నారు. ఇంకొందరు నేరుగా వడ్లు చల్లుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా వర్షాలు తప్ప వానలు జోరందుకోవడం లేదు. దీంతో ఈ సీజన్లో ఇప్పటి వరకు లోటు- వర్షపాతమే నమోదైంది. వెదజల్లుడు పద్ధతిలో వేసిన వరి పొలాలతో పాటు, నారుమడులు, పత్తి మొక్కలు ఎండే పరిస్థితి వచ్చింది. వాటిని కాపాడుకునేందుకు అన్నదాతలు కష్టాలు పడుతున్నారు. బావి, బోర్లున్న రైతులు నీటి తడులు కట్టుకుంటుండగా, పూర్తిగా వర్షాధారంపైనే పంటలు వేసిన రైతులు మాత్రం చినుకు పడకపోతుందా అని ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. అనేక మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే తక్కువగా వర్షాలుపడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంత భిన్నమైన పరిస్థితి ఉంది. 23 మండలాలకు గాను 11 మండలాల్లో లోటు- వర్షపాతం నమోదైంది. నాలుగు మండలాల్లో సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు పడగా, మిగిలిన 8 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. పినపాకలో 46.8 శాతం, కరకగూడెంలో 46.5 శాతం, దుమ్ముగూడెంలో 42.7, మణుగూరులో 34.7 శాతం లోటు- వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా నారుమడులు ఎండిపోతున్న విషయాన్ని బాధిత రైతులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నాలుగు రోజుల కింద సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేశారు. రెండ్రోజుల కింద పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని విడుదల చేశారు. నాలుగైదు రోజుల్లో ఆయకట్టు- మండలాల పరిధిలో ఈ ప్రాజెక్టుల ద్వారా విడుదల చేసిన నీరు పంటలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ఆయకట్టు- లేని మండలాల్లో మాత్రం పూర్తిగా వర్షాలపైనే ఆధారపడి ఉండడంతో వానలు ముమ్మరంగా కురిస్తే తప్ప పంటలను దక్కించుకునే పరిస్థితి లేదు. సరైన వర్షాలు లేక మొలిచిన పత్తి మొక్కలు వాడిపోతున్నాయి.. మొదట వేసిన విత్తనాలు మొలవకపోవడంతో రెండోసారి వేయాల్సి వచ్చింది. వాన వస్తేనే పెట్టిన పెట్టుబడులైనా వస్తాయని ఆశ పడుతున్నారు. జులై నెల సగం గడిచినా ఆశించిన మేర వర్షాలు పడకపోవడంతో నారు ముదిరిపోతోంది. మరో వారం రోజుల్లో వర్షాలు పడకపోతే నారు పనికి రాకుండా పోతుంది. లక్షలాది మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. వానాకాలం ప్రారంభమై నెలన్నర గడిచినా కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. లోటు వర్షపాతం నమోదు కావడం కలవరపెడుతోంది. ప్రస్తుత సీజన్లో లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా జులై రెండో వారం గడిచినా 20 శాతం పంటలు కూడా సాగులోకి రాలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి 3.6 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేస్తే ప్రస్తుతం 30 వేల ఎకరాలలోపే సాగవుతుంది. 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా వేయగా 60 వేల ఎకరాల్లో మాత్రమే గింజలు విత్తారు. మొక్కజొన్న 30 వేల ఎకరాల్లో అంచనా వేయగా 15 వేలు, కందులు 10 వేల ఎకరాల అంచనాల్లో 3 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. జిల్లాలో జులై రెండో వారం నాటికి 183.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 155.9 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. సాధారణ వర్షపాతంలో 27.3 లోటు- వర్షపాతం నమోదైంది.

# కర్కాటక సంక్రమణం

**• దక్షిణాయనం ప్రారంభం (ఆధ్యాత్మిక చింతన )**

**తిరుమల,జూలై16:** ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం ప్రతి జనవరి 15 నుండి జూలై 15 వరకు ఉత్తరాయణం అని జూలై 16 నుండి జనవరి 14 వరకు ఉండే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు.ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే సూర్యుడి గమనంలో కలిగిన మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు. 'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని మనకు తెలుసు. కానీ మనం సూర్యోదయాన్ని గమనిస్తే, అది సరిగ్గా తూర్పు దిశలో జరగదు. సూర్యుడు సరిగ్గా తూర్పు దిశ మధ్యలో ఉదయించేది సంవత్సరంలో 2 రోజులు మాత్రమే. మొదటిది సెప్టెంబరు 23, రెండవది మార్చి 21. మిగితా రోజులలో 6 నెలల కాలం కాస్త ఈశాన్యానికి దగ్గరగానూ, మరో 6 నెలల కాలం ఆగ్నేయానికి దగ్గరగానూ సూర్యోదయం జరుగుతుంది. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'ఉత్తరాయనం' అని, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'దక్షిణాయనం' అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు.ఆధ్యాత్మికంగా చెప్పుకోలవలసి వస్తే ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇటువంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సహాయం బాగా అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో అనేక ఉపాసనలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం కూడా అయ్యింది. సంవత్సరంలో ఉత్తారాయనానికి ఎంత విశిష్టత ఉందో, దక్షిణాయనానికి కూడా అంతే ఉంది. రెండు కాలపురుషుని అంతర్భాగాలే.





## దరఖాస్తులు పరిశీలించాక

# కొత్త కార్డులు

**• ఆన్లైన్లో పరిశీలన అయ్యాక జారీ**

**నిజామాబాద్,జూలై16:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డులు 771 జారీ కానున్నాయి. పాత వాటితో పాటు, కొత్త కార్డుల్లో అదనంగా 1,73,388 మంది సభ్యులను చేర్చారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది నిరంతర పక్రియ. కొత్త కార్డుల పంపిణీ ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల తర్వాత లబ్ధిదారులకు ఇస్తాం. ఇప్పటికే పత్రాలు వచ్చాయి. ఆన్లైన్లో వచ్చే అప్లికేషన్లను పరిశీలిస్తూ వెంటనే జారీ చేస్తున్నాం. ఇంకా జారీ చేస్తాం అని అన్నారు. నియోజకవర్గాల వారీగా మీటింగ్లు నిర్వహించి కార్డుల పంపిణీ చేసే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై ఉన్నతాధికారుల నుంచి సమాచారం రావాల్సి ఉందని చెబుతున్నారు. సీఎం సందేశంతో కూడిన లేఖలు ఇప్పటికే డీఎస్వో ఆఫీసులకు చేరాయి. కార్డులతోపాటు-, లబ్ధిదారుల సంఖ్య పెరిగిన దృష్ట్యా బియ్యం కోటా పెరగనుంది. ఈ నెలలో కొత్తగా జారీ అవుతున్న కార్డులు, కొత్త సభ్యులకు సెప్టెంబర్ నెలలో రేషన్ బియ్యం ఇస్తారు. ఇప్పటికే ఆగస్టు నెల వరకు 3 నెలల కోటాను జూన్ లోనే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ సర్కార్ కొత్తగా రేషన్ కార్డులతో పాటు-, ఇది వరకు ఉన్న కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు చేర్చే పక్రియ చేపట్టింది. గ్రామాలు, టౌన్లలో ప్రజా పాలన మీటింగ్లు నిర్వహించి అప్లికేషన్లు స్వీకరించారు. దీంతో పాటే మీసేవలో అప్లికేషన్లు తీసుకున్నారు. గత కొన్ని నెలలుగా పాత రేషన్ కార్డుల్లో సభ్యులను చేర్చటం, కార్డుల జారీ పక్రియ నిర్వహిస్తోంది. అప్లికేషన్లను వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి ఆన్ లైన్లో ఎంట్రీ చేసి కార్డులు ఇస్తారు. ఇప్పటికే కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చిన వారికి కూడా బియ్యం వచ్చాయి. చాలా మంది కొన్నేళ్లుగా రేషన్ కార్డుల కోసం, కొత్త సభ్యులను చేర్చటం కోసం మీసేవాతో పాటు, ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాలకు వచ్చే ప్రజాప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించారు. కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో కూడా తమకు రేషన్ కార్డులు ఇప్పించాలని వినతిపత్రాలు ఇచ్చారు. కొత్త కార్డులను జారీ చేయడంతో పాటు-, మెంబర్లను చేర్చడం పై గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. దీంతో ప్రతి జిల్లాలో వేలాది సంఖ్యలో అప్లికేషన్లు ఏండ్ల తరబడి పెండింగ్లో ఉన్నాయి.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం
గురువారం, 17 జులై 2025



# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చినా, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఐసీసీ ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌ను బుధవారం అప్డేట్ చేసింది. విరాట్ టీ20 రేటింగ్స్‌ను ఐసీసీ 897 రేటింగ్ పాయింట్స్ నుంచి 909కి పెంచింది. దీంతో విరాట్ అరుదైన ఘనత సాధించాడు.విరాట్ కెరీర్‌లో టెస్టుల్లో 937, వన్డేల్లో 911 అత్యుత్తమ రేటింగ్స్. తాజాగా టీ 20 ఫార్మాట్‌లోనూ 900 మార్క్ క్రాస్ అయ్యాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మురీడు ఫార్మాట్‌లోనూ 900ం రేటింగ్స్ సాధించిన భారత ఏకైక ప్లేయర్‌గా విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఇక ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ ప్లేయర్ డేవిడ్ మలన్ 919 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాత స్థానాల్లో 909 రేటింగ్స్‌తో విరాట్, సూర్యకుమార్ యాదవ్ ఉన్నారు. కాగా, 2024 వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కెరీర్‌లో 125 టీ20 మ్యాచ్‌ల్లో 137.04 స్ట్రైక్‌రేట్‌తో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే విరాట్ గతంలో 2017, 2018లో ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికయ్యాడు.ఇక ఐసీసీ బుధవారం రిలీజ్ చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (888) మళ్లీ టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. టీమ్ఇండియా యంగ్ ప్లేయర్లు యశస్వి జైస్వాల్ (801 రేటింగ్స్) ఒక స్థానం కోల్పోయి ఐదో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. పంత్ (779 రేటింగ్స్) 8వ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (765 రేటింగ్స్) 9న ప్లేస్‌ల్లో ఉన్నారు. మరోవైపు, బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 901 రేటింగ్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న కగిసో రబాడ (851 రేటింగ్స్) బుమ్రాకు మధ్య 50 పాయింట్ల తేడా ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన పింక్ బాల్ టెస్టులో హ్యాట్రిక్ సహా ఆరు వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఆరు స్థానాలు ఎగబాకాడు. ఈ క్రమంలో బోలాండ్ ఆరో స్థానంలో నిలిచి కెరీర్‌లో బెస్ట్ ర్యాంకు అందుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్ (3వ), హేజిల్‌వుడ్ (4వ), నాథన్ లైయన్ (8వ), మిచెల్ స్టార్క్ (10వ) స్థానాల్లో కొనసాగుతున్నారు.


# జడేజా బ్యాటింగ్ అద్భుతం: చతేశ్వర్ పుజారా



లార్డ్స్ టెస్ట్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ పోరాడినా 22 పరుగుల తేడాతో ఓటమి తప్పలేదు. ఈ ఓటమి తర్వాత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా బ్యాటింగ్ గురించి అంతటా చర్చ జరుగుతోంది. స్టార్ ఆల్ రౌండర్ జడేజా మూడో టెస్టు మ్యాచ్‌లోని 2 ఇన్నింగ్స్‌లలో అర్ధ సెంచరీలు సాధించాడు. కానీ కీలకమైన చివరి నిమిషాలలో భారీ షాట్లు ఆడటానికి ఆసక్తి చూపలేదు. దీనిపై మాజీ కోచ్ అనిల్ కుంబ్లే, మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, సౌరవ్ గంగూలీ వంటి దిగ్గజాలు జడేజా ఆటతీరుపై ప్రశ్నించారు. జడేజా కొంచెం రిస్క్ తీసుకోకూడదా అని ప్రశ్నలు లేవనెత్తారు. హీరోచితంగా పోరాడినా మనకు అనుకూల ఫలితం రాకపోవడంతో జడేజాపై విమర్శలు, ప్రశ్నలకు చతేశ్వర్ పుజారా సమాధానం ఇచ్చాడు. జడేజా తన సంపూర్ణ మద్దతు ప్రకటించాడు.పిచ్ పరిస్థితి, మ్యాచ్ లో భారత కండీషన్ బట్టి జడేజా ఎలా బ్యాటింగ్ చేశాడని స్పష్టం చేశాడు. ఆ సమయంలో పరిస్థితికి తగ్గట్లుగా ఆడినా, జడేజా వేగంగా ఆడలేకపోయాడు. అసలే బంతి మెత్తబడింది. పిచ్ కూడా నెమ్మదిగా ఉంది. పైగా, అతనితో మరో ఎండ్ లో టెయిలెండర్లు బ్యాటింగ్ చేస్తున్నారు. అలాంటి పరిస్థితిలో, తక్కువ టార్గెట్ కావడంతో ఇంగ్లాండ్ బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ బ్యాటింగ్ చేశాడు. వీలు చిక్కినప్పుడు ఓవర్ కు ఓసారి స్ట్రైక్ రొటేట్ చేస్తూ బౌలర్లు తక్కువ బంతులు స్ట్రైకింగ్ తీసుకునేలా బ్యాటింగ్ ఆడాడు. అవకాశం వచ్చినప్పుడు వేగంగా ఆడాలని జడేజా భావించి ఉంటాడు. అతను పరిస్థితులను అర్థం చేసుకుని తెలివిగా బ్యాటింగ్ చేశాడని' అన్నారు.మిడాఫ్, కవర్స్ మధ్య ఖచ్చితంగా ఎక్కువ స్పేస్ ఉందని, ఆ వైపు జడేజా బంతిని తరలించాలని చూసే ఛాన్స్ ఉందని పుజారా అంగీకరించాడు. వాస్తవానికి ఇంగ్లాండ్ బౌలర్లు ఆ లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేదని, దానివల్ల జడేజాకు ఆ దిశగా ఆ షాట్ ఆడటానికి వీలు కాలేదని అన్నాడు. బంతి మెత్తబడినప్పుడు అలా ఆడటం కూడా ఈజీ కాదు. జడేజా టెక్నిక్ ఇప్పుడు గతంలో కంటే మెరుగైంది. అతను ఇప్పుడు స్పిన్‌ను మాత్రమే కాకుండా, ఫాస్ట్ బౌలర్లను సైతం సమర్థవంతంగా ఎదుర్కొని బ్యాటింగ్ చేస్తున్నాడని జడేజాపై ప్రశంసలు కురిపించాడు.రవీంద్ర జడేజా తాజాగా టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో 109 సగటుతో ఏకంగా 327 పరుగులు చేశాడు. జడేజా వరుసగా 4 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో హాఫ్ సెంచరీలు చేశాడు. తన కెరీర్‌లోనే బెస్ట్ ఫామ్‌లో ఉన్నాడని ఇది నిరూపిస్తుంది. అది కూడా ఇంగ్లాండ్ గడ్డమీద స్టార్ బ్యాటర్లకు మాత్రమే సాధ్యమయ్యే రికార్డు ఇదిసిరీస్‌లో చివరి టెస్ట్ మాంచెస్టర్ వేదికగా రవీంద్ర జడేజా నుండి మరో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనను భారత అభిమానులు ఆశిస్తున్నారు. స్టార్ బ్యాటర్లతో పోటీ పడి ఆల్ రౌండర్ జడేజా పరుగులు సాధిస్తున్నాడు.

# షోయబ్ బషీర్ స్థానంలో జట్టులోకి వెటరన్ లియామ్ డాసన్

ఇండియాతో మాంచెస్టర్ తో ఈనెల 23 నుంచి ప్రారంభమయ్యే నాలుగో టెస్టుకు సంబంధించి ఇంగ్లాండ్ కీలక మార్పు చేసింది. గాయపడిన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో వెటరన్ లియామ్ డాసన్ ను జట్టులోకి తీసుకుంది. మూడో రోజు రిషభ్ పంత్ కొట్టిన బంతిని అందుకునే ప్రయత్నంలో బషీర్ గాయపడిన సంగతి తెలిసిందే. అతని ఎడమ చేతి చిటికెన వేలు విరగడంతో సర్జరీ చేయనున్నారు. దీంతో మిగతా రెండు టెస్టులకు తనను జట్టు నుంచి తప్పించారు. ఆ స్థానంలో డాసన్ ని ఎంపిక చేశారు. నిజానికి బషీర్ స్థానంలో రెహాన్ అహ్మద్, జాక్ లీచ్, టామ్ హార్ట్ లీ పోటీ పడినా, కౌంటీల్లో చాలా అనుభవం ఉన్న డాసన్ కే ఇంగ్లాండ్ ఓటేసింది. తను చివరిసారిగా 2017లో సౌతాఫ్రికాపై టెస్టు ఆడాడు. అయితే ఇప్పటివరకు తను మూడు టెస్టులు ఆడగా, కేవలం ఏడు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. అయితే దేశవాళీల్లో అతను నిలకడగా రాణిస్తుండటంతో, తిరిగి రీ ఎంట్రీ దక్కింది. నిజానికి లెఫార్మ్ స్పిన్నరైన డాసన్.. వికెట్ కు వికెట్ అక్యూరెట్ గా బౌలింగ్ చేయగలడు. ఇక అతడికి బ్యాటింగ్ సామర్థ్యం కూడా ఉంది. 35 ఏళ్ల డాసన్ ఇప్పటివరకు 212 మ్యాచ్ లు ఆడగా, 371 వికెట్లు తీశాడు. సగటు 31.5 కావడం విశేషం. ఇక బ్యాటింగ్ లో 35కి పైగా సగటుతో 56 ఫిఫ్టీలు, 18 సెంచరీలు కూడా చేశాడు. నాలుగో టెస్టులో డాసన్ ఆడినట్లయితే ఇంగ్లాండ్ లోయర్ ఆర్డర్ మరింత పటిష్టమవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరోవైపు మూడో టెస్టు మూడో రోజు గాయపడినప్పటికీ, అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లో బషీర్ తన ఉనికిని చాటుకున్నాడు. ముఖ్యంగా బ్యాటింగ్ లో రెండు పరుగులు చేసిన బషీర్.. బౌలింగ్ లో మాత్రం కీలక వికెట్ ను సాధించాడు. పదో వికెట్ అయిన మహ్మద్ సిరాజ్ ను ఔట్ చేయడంలో ఇంగ్లాండ్ పేసర్లు చేతులెత్తేస్తే, బషీర్ మాత్రం అతడిని ఔట్ చేసి, జట్టుకు విజయాన్ని ఖాయం చేశాడు. ఎడమ చేతికి కట్టుతోనే తను బ్యాటింగ్, బౌలింగ్ చేయడం విశేషం. మరోవైపు దేశవాళీల్లో నిలకడగా రాణించడంతోనే డాసన్ ని జట్టులోకి తీసుకున్నట్లు ఇంగ్లాండ్ సెలెక్టర్ ల్యూక్ రైట్ స్పష్టం చేశాడు. హాంప్‌షైర్ తరపున తను అద్భుతంగా రాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశాడు. ఇక గతనెలలో వెస్టిండీస్ తో జరిగిన టీ20 సిరీస్ లోనూ డాసన్ అడాడు. ఈ సిరీస్ లో ఐదు వికెట్లు తీసి ఉమ్మడి అత్యుత్తమ బౌలర్ గా నిలిచాడు. ఇలాంటి ప్రదర్శనే నాలుగో టెస్టులో కొనసాగించాలని తను భావిస్తున్నాడు. నాలుగో టెస్టుకు ఇంగ్లాండ్ స్క్వాడ్: బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెతెల్, హేరీ బ్రూక్, బ్రైడెన్ కార్స్, జాక్ క్రాలీ, లియామ్ డాసన్, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్.







# రోహిత్, కోహ్లీ ఉంటే మూడో టెస్టులో ఇండియా గెలిచేదేమో!

**● బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వ్యాఖ్యా**

దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత యువ టీమిండియా.. తొలిసారిగా ఇంగ్లాండ్ పర్యటన చేస్తూ, ఆకట్టుకుంటుంది. ఐదు టెస్టుల సిరీస్ లో తొలి మూడు మ్యాచ్ లు ముగిసేసరికి 1-2తో వెనుకంజలో నిలిచినా, ఇప్పటివరకు జరిగిన ఈ టెస్టుల్లో మన టీమే పైచేయి సాధించింది. మ్యాచ్ లో చాలా భాగం వరకు ఆధిపత్యం ప్రదర్శించింది. ఇక మూడో టెస్టులో అనుభవం లేక పోవడం వల్ల టీమిండియాకు ఓటమి పాలైందని పేర్కొంటున్నారు చాలామంది. ముఖ్యంగా రోహిత్, కోహ్లీ ఉంటే కథ వేరుగా ఉండేదని, ఈ మ్యాచ్ లో కచ్చితంగా విజయం సాధించేవారమని భారత అభిమానులు చర్చ జరుపుతున్నారు. తాజాగా దీనిపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వ్యాఖ్యానించారు. రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ పై ప్రకటన చేశారు. మూడో టెస్టులో ఈ దిగ్గజాలు ఉంటే బాగుండేదని, కచ్చితంగా గెలిచే వారమనే వ్యాఖ్యలతో శుక్లా ఏకీభవించారు. అయితే వారి రిటైర్మెంట్ నిర్ణయం వెనకాల బీసీసీఐ పాత్ర ఏమీ లేదని పునరుద్ఘాటించారు. రిటైర్మెంట్ అనేది సొంత నిర్ణయమని, దీనిపై బోర్డు కలగ జేసుకోలేదని పేర్కొన్నారు. ఏ ఆటగాడిని కూడా రిటైరవ్వాలని బోర్డు ఆదేశించ జాలబోదని తెలిపారు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచాక రోకో ద్వయం.. పొట్టి ఫార్మాట్ కు టాటా చెప్పారు. అలాగే ఈ ఏడాది ఆస్ట్రేలియా పర్యటన తర్వాత సడెన్ గా ముందు రోహిత్, ఆ తర్వాత కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికారు. అయితే వన్డేలకు మాత్రం అందుబాటులో ఉంటామని వెల్లడించారు. ఈ దిగ్గజాలు వన్డేలకు అందుబాటులో ఉండటం మంచి పరిణామమని శుక్లా పేర్కొన్నారు. ఇక ఈ పర్యటనకి ముందు జట్టులో తన స్థానంపై ఎదురైన ప్రశ్నలకు గిల్ అద్భుతంగా సమాధామనిచ్చాడని శుక్లా పేర్కొన్నారు. ఒక డబుల్ సెంచరీ, రెండు సెంచరీలతో సిరీస్ లో టాప్ స్కోరర్ గా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఆటగాడిగానే కాకుండా కెప్టెన్ గా కూడా గిల్ ఆకట్టుకున్నాడని ప్రశంసించారు. ఇక ఈ సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన గిల్.. ఇంగ్లాండ్ లో ఒక సిరీస్ లో అత్యధిక రన్స్ చేసిన భారత బ్యాటర్ గా రికార్డులకెక్కాడు. మరోవైపు నాలుగో టెస్టులో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఆడించాలని మాజీ కోచ్ అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. నాలుగో టెస్టుకు ఇంకా వారం రోజులకుపైగా వ్యవధి ఉండటంతో బుమ్రాను ఆడిస్తే బాగుంటుందని, బుమ్రా లేకపోతే, జట్టు ఓడిపోయే ప్రమాదముందని తెలిపాడు. నాలుగో టెస్టులో భారత్ ఓడితే సిరీస్ ఫలితం తేలి పోతుందని, అందుకే బుమ్రాను ఆడించాలని సూచించాడు. నిజానికి ఈ సిరీస్ కంటే ముందే, వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా కేవలం మూడు టెస్టులు మాత్రమే జస్ ప్రీత్ బుమ్రా ఆడతాడని హెడ్ కోచ్ గౌతం గంభీర్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈనెల 23 నుంచి మాంచెస్టర్ లో నాలుటో టెస్టు ప్రారంభం కానుంది.



## బ్రిటన్ కింగ్‌తో టీమ్ఇండియా

# ఫొటోషూట్

టీమ్ఇండియా పురుషుల, మహిళల క్రికెట్ జట్లు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాయి. పురుషుల జట్టు ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ ఆడుతుండగా, మహిళల టీమ్ ఆతిథ్య జట్టుతో వైట్ బాల్ సిరీస్‌లో తలపడుతోంది. అయితే ఈ గ్యాప్‌లో పురుష, మహిళల జట్లు మంగళవారం లండన్‌లోని సెయింట్ జేమ్స్ ప్యాలెస్‌లో కింగ్ చార్లెస్ %×××%ను మర్యాదపూర్వకంగా కలిశాయి.ఆయనతో కలిసి రెండు జట్లు, మేనేజ్‌మెంట్ ఫొటో దిగారు. ఈ ఫ్రేమ్‌లో ఆటగాళ్లతోపాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, రాజీవ్ శుక్లా ఉన్నారు. అనంతరం కింగ్ చార్లెస్ ప్లేయర్లతో సరదాగా కాసేపు ముచ్చటించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.కాగా పురుషుల పర్యటనలో ఇప్పటికే మూడు టెస్టులు పూర్తయ్యాయి. తొలి, మూడో మ్యాచ్‌ల్లో ఇంగ్లాండ్ నెగ్గగా, ఎడ్జ్‌బాస్టన్‌లో టీమ్ఇండియా విజయం సాధించింది. దీంతో ప్రస్తుతం ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ జూలై 23- 27 మధ్యలో జరగనుంది. ఈ టెస్టుకు మాంచెస్టర్ ఓల్డ్ టఫోర్డ్ వేదిక కానుంది. ఈ సిరీస్‌లో టీమ్ఇండియా సజీవంగా ఉండాలంటే నాలుగో టెస్టు నెగ్గాల్సిందే. అప్పుడే భారత్ సిరీస్‌పై ఆశలతో ఐదో టెస్టుకు వెళ్తుంది. ఇక హెడింగ్లీ వేదికగా జరిగిన తొలి టెస్టులో బ్యాటింగ్ అద్భుతంగా ఉన్నప్పటికీ, బౌలింగ్‌లో విఫలమై మ్యాచ్ ఓడింది. తాజాగా లార్డ్స్ టెస్టులో సూపర్‌గా ఆడింది. ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసినప్పటికీ ఓటమి ఎదురైంది. 193 పరుగుల ఛేదనలో జడేజా (61) పోరాడినప్పటికీ ఓటమి తప్పలేదు!మహిళల క్రికెట్ జట్టు అదరగొట్టింది. ఈ పర్యటనలో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ దక్కించుకుంది. ఈ సిరీస్‌ను భారత్ మహిళల 3-2తో విజయం సాధించారు. కాగా, టీమ్ఇండియా ఉమెన్స్ జట్టు ఇంగ్లాండ్ గడ్డపై టీ20 సిరీస్ నెగ్గడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ఆడాల్సి ఉంది. బుధవారం ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇందులో మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. టీ20 సిరీస్ నెగ్గిన జోష్‌లో వన్డే సిరీస్‌నూ పట్టేయాలని టీమ్ఇండియా అభిమానులు ఆశిస్తున్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




# ‘వార్ 2’ కొత్త పోస్టర్ షేర్ చేసిన తారక్




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ స్పై థ్రిల్లర్ ‘వార్ 2’. ఈ మూవీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2019లో హృతిక్ నటించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ ‘వార్’కి ఇది సీక్వెల్‌గా వస్తున్న విషయం తెలిసిందే.
ఈ సినిమాలో హృతిక్ మరోసారి రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించనున్నారు. తారక్ ఈ ఫ్రాంచైజీలో ప్రతినాయకుడి పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఆగష్టు 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్ మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఈ సినిమా విడుదలకు ఇంకా 30 రోజులే ఉందని తెలుపుతూ.. చిత్రం బృందం కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేసింది. తాజాగా ఈ పోస్టర్‌ను ‘ఎక్స్’ వేదికగా తారక్ షేర్ చేశారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. యశ్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

## పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందిన కియారా-సిద్ధార్థ్



బాలీవుడ్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా, నటి కియారా అద్వాణీలకు తల్లిదండ్రులుగా ప్రమోషన్ వచ్చింది. కియారా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఈ జంట సోషల్‌మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ముంబై రిలియన్స్ ఆస్పత్రిలో కియారా ప్రసవించింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా సెలబ్రిటీలు, అభిమానులు వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు 2025 ఫిబ్రవరిలో ఈ జంట ప్రకటించారు. 2021లో విడుదలైన ‘షేర్షా’ అనే చిత్రంలో సిద్ధార్థ్, కియారా కలిసి నటించారు. ఆ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయమే ప్రేమకు, ఆ తర్వాత పెళ్లికి దారి తీసింది.‘కాఫీ విత్ కరణ్’ సీజన్ 8లో కియారా తన ప్రేమ కథను పంచుకుంది. ఇటలీలో సిద్ధార్థ్ తనకు ప్రపోజ్ చేశాడని తెలిపింది. దీంతో 2023, ఫిబ్రవరి 7న వీరి వివాహం జరిగింది. ఇక సినిమాల విషయానికొస్తే.. కియారా త్వరలో ఎన్టిఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న ‘వార్-2’ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. సిద్ధార్థ్, జాన్వీ కపూర్‌తో కలిసి ‘పరమ్ సుందరి’ అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు అరునాబ్ కుమార్ దర్శకత్వంలో ‘వివాన్: ది ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్’లో సిద్ధార్థ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు.

# విద్యా వ్యవస్థను మార్చిన సినిమా.. ప్రభుత్వాల్లో కదలిక






సినిమా ఇండస్ట్రీ సమాజంలో ఎంతో కొంత మార్పును తీసుకు వస్తుంది. హీరోల పాత్రల ప్రభావం యూత్ పై ఎక్కువగా ఉంటుంది. చాలా మంది కుర్రాళ్లు సినిమాల్లోని హీరోల పాత్రలను ఆదర్శంగా తీసుకుని మంచి పనులు లేదా చెడు పనులు చేయడం మనం చూస్తూ ఉంటాం. అయితే ప్రభుత్వాలు, వ్యవస్థలు సినిమాలను ఆదర్శంగా తీసుకోవడం ఎక్కడా జరగలేదు. సినిమాల్లో వచ్చే సన్నివేశాలను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్న సందర్భం ఎక్కడా లేదు. అయితే గత ఏడాది చివర్లో వచ్చిన ఒక మలయాళ సినిమా మొత్తం ప్రభుత్వ విధానాలను మార్చేస్తుంది. వందల ఏళ్లుగా ఉన్న విద్యా వ్యవస్థ తీరును మార్చేసింది. మలయాళ సినిమా ‘స్థానార్థి శ్రీకుట్టన్’ అనే సినిమా పాఠశాల విద్య గురించి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎలా ఉంటారు అనే విషయాన్ని చూపిస్తూ సినిమా కథ సాగుతుంది. నలుగురు అల్లరి పిల్లల గురించి ఈ సినిమా కథ. వారిని సక్రమమైన మార్గంలో పెట్టే కథాంశంతో ఆ సినిమా సాగింది. శ్రీకుట్టన్ హీరోగా నటించిన ఈ సినిమాకు వినేష్ విశ్వనాథ్ దర్శకత్వం వహించాడు. పీఎస్ జయహరి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో బ్యాక్ బేంచ్ సిస్టంను తొలగించాలని చక్కని స్క్రీన్‌ప్లేతో చెప్పడం జరిగింది. బ్యాక్ బెంచ్‌ల్లో ఉన్న విద్యార్థులు తమ యొక్క ప్రతిభను చూపించడం లేదు. బ్యాక్ బెంచర్స్ అంటే చదువురాని వారు అనే అభిప్రాయం పడిపోయింది. ఆ విషయాన్ని హైలైట్‌గా చేస్తూ ఆ సినిమాను చేయడం జరిగింది. గత ఏడాది చివర్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన స్థానార్థి శ్రీకుట్టన్ సినిమా కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునేలా చేసింది. క్లాస్ రూంలో బెంచ్‌లు ఇకపై యూ ఆకారంలో ఉండేలా నిర్ణయం తీసుకుంది. బ్యాక్ బెంచ్ అనేది లేకుండా స్కూల్స్ ని అన్ని క్లాస్‌ల్లో బెంచ్‌ల ఏర్పాటును కేరళ ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఇప్పటికే చాలా స్కూల్స్ లో బ్యాక్ బెంచ్ లు లేకుండా చేసింది. కేరళలో ఇలాంటి విద్యా వ్యవస్థ మార్పులు చాలా స్పీడ్‌గా జరుగుతున్నాయి. అయితే ఇప్పుడు ఈ మార్పు తెలుగు రాష్ట్రాల్లోనూ వచ్చే అవకాశం కనిపిస్తుంది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన గొప్ప నిర్ణయం తీసుకుని బ్యాక్ బెంచ్‌లు లేకుండా చేశారు. ఇటీవల కలెక్టర్ దాసరి హరి చందన సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లిలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. ఆ సమయంలో తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లు లేకుండా చూడాలని సూచించారు. ఇంకా పలు రకాల సూచనలు స్కూల్ ప్రిన్స్‌పల్‌కి ఆమె చేశారు. అందులో ప్రధానంగా క్లాస్‌లోని బెంచ్‌లు ఒకదాని వెనుక ఒకటి కాకుండా సమాంతరంగా టీచర్‌కి అన్ని సమ దూరంలో ఉండేవిధంగా ప్లాన్ చేశారు. ఈ వ్యవస్థ వల్ల పిల్లల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, బ్యాక్ బెంచర్స్ అనే ఆలోచన తగ్గుతుందని, ముందు బెంచ్ పిల్లలతో సమానంగా తాము ఉన్నామని వారు అనుకుంటారు. తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి విద్యాలో ముందుకు సాగుతారని విశ్లేషకులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని స్కూల్స్‌లోనూ ఈ బ్యాక్ బెంచ్ అనేది లేకుండా చేయాల్సిన అవసరం ఉందని విద్యా వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఆకాశవాణితో పాన్ ఇండియా స్టార్!



‘కాంతార’తో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి తనని తానే పాన్ ఇండియా స్టార్ గా ఆవిష్కరించుకున్నాడు. ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన ఆసినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. స్వీయా దర్శకత్వంలో తెరకెక్కించి తొలి సినిమాతోనే టాలీవుడ్ లో పెద్ద స్టార్గా ఎదిగాడు. ఇప్పుడతడితో బడా నిర్మాణ సంస్థలే సినిమాలు నిర్మిస్తున్నాయి. కాంతార చాప్టర్ వన్‌కోసం హెూంబలే ఫిల్మ్స్ 200 కోట్లు ఖర్చు చేస్తుందంటే రిషబ్ శెట్టిని వాళ్లెంతగా నమ్మారు ? అన్నది అద్దం పడుతుంది. అలాగే హనుమాన్‌సీక్వెల్ గా రూపొందుతున్న జైహనుమాన్‌లో నటిస్తున్నాడు. ఎంతో మంది నటులు ఉన్న ప్రశాంత్ వర్మ ఏరి కోరి మరీ రిషబెట్ శెట్టిని తీసుకున్నాడు. అలాగే బాలీవుడ్ లో ఛత్రపతి శివాజీ మహరాజ్ స్టోరీని రిషబ్ శెట్టి తెరకెక్కిస్తున్నాడు. ఇవన్నీ ఎలా సాధ్యమవుతున్నాయంటే? కేవలం అతడిలో ఉన్న ప్రతిభతోనే అన్నది సుస్పష్టం. స్టోరీలు..పాత్రల పరంగా రిషబ్ శెట్టి థింకింగ్ ప్రోసస్ యూనిక్ గా ఉంటుంది.రొటీన్ సినిమాలు...రెగ్యులర్ కమర్శియల్ చిత్రాలకు భిన్నంగా ప్రయత్నించం అతడు ప్రత్యేకత. అందుకే అతడిని నమ్మి నిర్మాతలు వందల కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. సాధారణంగా పెద్ద స్టార్ అయితే తప్ప ఇంత మొత్తంలో ఇన్వెస్ట్ చేయరు. కానీ రిషబ్ శెట్టి మల్టీ ట్యాలెంటెడ్ పర్సనాల్టీ. నటనతో పాటు డైరెక్షన్ చేస్తాడు. సొంతంగా కథల్ని తానే రాసుకుంటాడు. ఇలాంటి క్వాలిటీలు ఉన్న రేర్ ఆర్టిస్ట్ కావడంతో నిర్మాతలు నమ్మకంగా ముందుకెళ్తున్నారు.

# వీరమల్లు.. క్రిష్ కూడా బిజీబిజీగా..

టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి గురించి అందరికీ తెలిసిందే. తన మేకింగ్ అండ్ టేకింగ్ తో ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. స్పెషల్ ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు ఘాటీ మూవీతో బిజీగా ఉన్నారు. స్టార్ హీరోయిన్ అనుష్క లీడ్ రోల్ లో నటిస్తున్న ఆ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. అయితే దాని కన్నా ముందు క్రిష్ దర్శకత్వం వహించిన హరిహర వీరమల్లు చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఆ సినిమాలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో నటించారు. భారీ బడ్జెట్ తో ఏఎం రత్నం దర్శకత్వం వహించిన ఆ చిత్రం.. ఇప్పుడు జులై 24న రిలీజ్ కానుంది. ఐదేళ్ల పాటు సెట్స్ పై ఉన్న ఆ మూవీ.. థియేటర్స్ లో మరో ఎనిమిది రోజుల్లో సందడి చేయనుంది. దీంతో ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. అయితే క్రిష్.. వీరమల్లు మూవీకి ముందు దర్శకుడిగా వ్యవహరించారు. మూడేళ్ల పాటు పనిచేశారు. షూటింగ్ ను చాలా వరకు కంప్లీట్ చేశారు. స్క్రిప్ట్ ను సినిమా రూపంలో మార్చారు. ఆ తర్వాత అనూహ్యంగా ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు క్రిష్. దీంతో జ్యోతి కృష్ణ ఆ బాధ్యతలు తీసుకుని సినిమాను కంప్లీట్ చేశారు. కానీ క్రిష్ ను మాత్రం ఎవరూ మర్చిపోరు. సినిమాకు సంబంధించిన పూర్తి అవగాహన ఆయనకు ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఎందుకంటే 75 శాతం చిత్రీకరణ పూర్తి చేశారని టాక్ ఉంది.అయితే ఇప్పుడు వీరమల్లు ప్రమోషన్స్ టైమ్ లో ఆయన కనపడకపోవడంతో సినీ ప్రియులు, అభిమానులు ఫీల్ అవుతున్నారు. ఒక్కటంటే ఒక్క ఈవెంట్ లో కూడా సందడి చేయకపోవడంతో పెద్ద లోటుగా భావిస్తున్నారు. కనీసం ఒక్క ఇంటర్వ్యూ అయినా ఇస్తారని ఆశించినా.. అది కూడా లేదని నెట్టింట కామెంట్లు పెడుతున్నారు. కానీ ప్రమోషన్స్ కు వచ్చినా రాకపోయినా కష్టాన్ని ఎప్పుడూ మర్చిపోమని అంటున్నారు. అదే సమయంలో క్రిష్ కు ఇప్పుడు వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొనే అంత టైమ్ లేదని మరికొందరు చెబుతున్నారు. ఎందుకంటే ఆయన తెరకెక్కిస్తున్న ఘాటీ ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ఇంకా కంప్లీట్ అవ్వకపోవడంతో కొత్త డేట్ ప్రకటించలేదు. దీంతో వాటిని దగ్గరుండి పూర్తి చేస్తున్నారని తెలుస్తోంది. అందుకే వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొనడం లేదని సమాచారం. మరి నిజమేంటో ఆయనకే తెలియాలి.




# దిష్టి తగిలేలా మెగా కపుల్

టాలీవుడ్ మోస్ట్ బ్యూటీ ఫుల్ కపుల్స్‌లో మెగా హీరో వరుణ్ తేజ్ - లావణ్య త్రిపాఠి దంపతులు ఉంటారు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలం పాటు ప్రేమలో ఉన్న వీరిద్దరూ 2023లో ఇటలీలోని టస్కానీలో వివాహం చేసుకున్నారు. మెగా ఫ్యామిలీ తో పాటు సన్నిహితలు, స్నేహితులు ఈ వివాహానికి హాజరు అయ్యారు. పెళ్లి తంతు వైభవంగా జరిగింది. పెళ్లి వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు వీరిద్దరు కలిసి ఉన్న ప్రతి ఫోటో నెట్టింట వైరల్ కావడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ మధ్య కాలంలో వరుణ్-లావణ్య త్రిపాఠి కలిసి ఉన్న పోటో సోషల్ మీడియా ద్వారా రాకపోవడంతో అభిమానులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు వరుణ్-లావణ్యల కొత్త ఫోటో సోషల్ మీడియా ద్వారా వచ్చింది. ఎప్పటిలాగే ఈ ఫోటోకు నెటిజన్స్ నుంచి మంచి స్పందన దక్కింది. మెగా ఫ్యాన్స్ ఈ ఫోటోను తెగ షేర్ చేసుకుంటూ లైక్ చేస్తున్నారు. మరికొందరు ఈ ఫోటోలో ఇద్దరు చాలా బాగున్నారు అంటూ కామెంట్ చేస్తున్నారు. లావణ్య త్రిపాఠి ప్రస్తుతం గర్భంతో ఉన్న విషయం తెల్సిందే. మే నెలలో వీరు తాము తల్లిదండ్రులం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దాంతో అతి త్వరలోనే మెగా ఫ్యామిలీ ఇంట కొత్త మెంబర్ యాడ్ కాబోతున్నాడు. లావణ్య గర్భవతిగా ఉన్న ఈ సమయంలో మరింత అందంగా కనిపిస్తున్నారు అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలో వీరిద్దరినీ చూస్తే ఎవరి దిష్టి అయినా తగిలేలా ఉందని కొందరు కామెంట్ చేస్తున్నారు.



# హీరో రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు మృతి



టాలీవుడ్ హీరో రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని రవితేజ నివాసంలో నిన్న రాత్రి రాజగోపాల్ రాజు తుదిశ్వాస విడిచారు. దీంతో రవితేజ ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి.
ఈ విషయం తెలిసిన టాలీవుడ్ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. రవితేజ సన్నిహితులు, ఇతర నటులు ఉదయాన్నే ఆయన ఇంటికి చేరుకుని రాజగోపాల్ రాజు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు.రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు కాగా, వారిలో రవితేజ పెద్ద కుమారుడు. రెండో కుమారుడు భరత్ 2017లో కారు ప్రమాదంలో మరణించారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656